


# ప్రజాప్రశ్న
తెలుగు దినపత్రిక




సంపుటి: 5 సంచిక: 32, పేజీలు - 08

ఆదివారం, జులై 6, 2025 వెల: 5 రూ/.

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

## ఆదాయ సమానత్వంలో భారత్ సత్తా

**- ప్రపంచంలోనే 4వ స్థానం**



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** ఆదాయ సమానత్వం విషయంలో భారతదేశం ప్రపంచంలోనే ఒక ఆదర్శవంతమైన దేశంగా నిలుస్తోంది. ప్రపంచ బ్యాంకు విడుదల చేసిన తాజా గణాంకాల ప్రకారం, ఆదాయ పంపిణీలో

2లో..

## కొందరి చేతుల్లోనే సంపద ఉండకూడదు

**- నితిన్ గడ్కరీ కీలక వ్యాఖ్యలు**

**నాగ్‌పూర్ (ప్రశ్న న్యూస్)** దేశంలో సంపద వికేంద్రీకరణ జరగాల్సిన అవసరం ఎంతైనా ఉందని కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ స్పష్టం చేశారు. సంపద కొందరి చేతుల్లోనే కేంద్రీకృతం కాకుండా చూడాలని, అది అందరికీ చేరేలా చర్యలు తీసుకోవడం అత్యవసరమని

2లో..



## నీరవ్ మోదీ సోదరుడు నేహాల్ మోదీ యూఎస్‌లో అరెస్ట్



**- మనీ లాండరింగ్, నేరపూరిత కుట్ర కేసుల్లో ప్రధాన నిందితుడిగా నెహాల్**

**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన రూ.13,578 కోట్ల పంజాబ్ నేషనల్ బ్యాంక్ (పీఎన్‌బీ) కుంభకోణం కేసులో భారత దర్యాప్తు సంస్థలకు భారీ విజయం లభించింది. ఈ కేసు సూత్రధారి,

2లో..

### ట్రంప్‌కు మోదీ తలొగ్గుతారు

# రాసిపెట్టుకోండి

**- రాహుల్ గాంధీ సంచలన వ్యాఖ్యలు**



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** అమెరికాతో వాణిజ్య ఒప్పందం విషయంలో ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వంపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధించిన సుంకాలకు ప్రధాని మోదీ తలొగ్గుతారని, ఈ విషయంలో కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ గుండెలు బాదుకోవడం తప్ప ఏమీ చేయలేరని ఆయన వ్యాఖ్యానించారు. తన మాటలను రాసిపెట్టుకోవాలంటూ సవాల్ విసిరారు. మూడు నెలల క్రితం భారత్‌పై అమెరికా 26 శాతం సుంకాలు విధిస్తున్నట్లు ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ సుంకాల సస్పెన్షన్ గడువు జులై 9తో ముగియనుండటంతో ఆలోగా ఓ వాణిజ్య ఒప్పందాన్ని కుదుర్చుకునేందుకు ఇరు దేశాలు ప్రయత్నిస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలు రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

2లో..

### తెలంగాణలో

# సవాల్ పాలిటిక్స్



**- ప్రాజెక్టులపై చర్చ అసెంబ్లీలోనా.? ప్రెస్ క్లబ్‌లోనా.?**

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ రాజకీయాల్లో నీరు నిప్పులు కురిపిస్తోంది. నీటి వాటాల ఒప్పందాలు, బనకచర్లపై చర్చించేందుకు ఎన్ని రోజులు కావాలంటే అన్ని రోజులు అసెంబ్లీ లో చర్చిద్దామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పదే పదే సవాల్ విసురుతున్నారు. ప్రతిపక్ష నేత కేసీఆర్ రావాలని డిమాండ్ చేస్తున్నారు. తాజాగా ఎల్బీ స్టేడియంలో జరిగిన సభలోనూ ఇదే సవాల్ చేశారు. దీనిపై కేటీఆర్ స్పందించారు. 72 గంటల సమయం ఇస్తున్నాం ప్రిపేర్ అయి సోమాజిగూడ ప్రెస్ క్లబ్ కు రావాలని రివర్స్ కౌంటర్ వేశారు. రేవంత్ రెడ్డి స్థాయికి కేసీఆర్ అక్కర్లేదని తాము చాలని కేటీఆర్ అన్నారు. కేటీఆర్ కౌంటర్ పై కాంగ్రెస్ నేతలు మండి పడుతున్నారు. అసెంబ్లీకి రమ్మంటే ప్రెస్‌క్లబ్‌లో ప్రెస్‌మీట్ పెడతామని అనడం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. సీఎం రేవంత్ రెడ్డి విసిరిన సవాల్ కేటీఆర్ కు అర్థం కానట్లుందని మంత్రి సీతక్క అన్నారు. విదేశాల్లో ఉన్న కేటీఆర్ తాను తెలంగాణకు వచ్చినట్లు చెప్పేందుకే మీడియా సమావేశం పెట్టినట్లు ఉందని ఎద్దేవా చేశారు.అసెంబ్లీలో చర్చిద్దాం రా అంటే కేటీఆర్ ప్రెస్‌క్లబ్‌కు రమ్మనడం ఏంటి? ప్రజలు ఎమ్మెల్యేలుగా ఎన్నుకుంది ప్రెస్‌క్లబ్‌లో చర్చించడానికి కాదన్నారు. బీఆర్ఎస్ డెడ్ అయిన పార్టీ డెడ్‌లైన్ పెట్టడం విడ్డూరంగా ఉంది. కేటీఆర్ నీ సొంత చెల్లే నిన్ను నాయకుడిగా గుర్తించడం లేదంటూ సీతక్క ఎద్దేవా చేశారు. పొన్నం ప్రభాకర్‌తో పాటు ఇతర నేతలు కూడా ఇవే సవాళ్లు చేశారు. మరో వైపు కేసీఆర్ రెండు రోజుల్లో ప్రెస్ మీట్ పెట్టే అవకాశాల ఉన్నాయని బీఆర్ఎస్ వర్గాలంటున్నాయి. కాళేశ్వరం, బనకచర్ల వంటి అంశాలపై కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ఆరోపణలపై కేసీఆర్ ప్రెస్మీట్ పెడతారని అంటున్నారు. పవర్ పాయింట్ ప్రజెంటేన్‌తో కేసీఆర్ చేసుకున్న ఒప్పందాల పత్రాలు, కాంగ్రెస్ పార్టీ చేసిన, చేస్తున్న అన్యాయాలను వివరించే పత్రాలను వెలుగులోకి తెస్తారని అంటున్నారు. అయితే ఎప్పుడు అనేది మాత్రం చెప్పడం లేదు. రెండు రోజుల్లో ఉండవచ్చని అంటున్నారు.

2లో..

## మూడేళ్లలో అమరావతి నిర్మాణం పూర్తి

**- ఏడు అంశాలకు సీఆర్డీఏ అథారిటీ ఆమోదం**



**అమరావతి (ప్రశ్న న్యూస్)** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన సమావేశమైన 50వ సీఆర్డీఏ అథారిటీ రాజధాని నిర్మాణానికి అవసరమైన కీలకమైన నిర్ణయాలను తీసుకుంది. మొత్తం ఏడు అంశాలకు సీఆర్డీఏ అథారిటీ ఆమోదాన్ని తెలియచేసింది. ఉండవల్లిలోని సీఎం క్యాంప్ కార్యాలయంలో జరిగిన సీఆర్డీఏ అథారిటీ సమావేశానికి పురపాలక శాఖ మంత్రి పి.నారాయణ, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్, సీఆర్డీఏ, ఏడీసీ, ఆర్థిక శాఖ, సీసీఎల్ఏకు చెందిన ఉన్నతాధికారులు హాజరయ్యారు. రాజధానిలో 20,494 ఎకరాల భూ సమీకరణకు సీఆర్డీఏ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. 4 అంతర్జాతీయ కన్వెన్షన్ సెంటర్ల నిర్మాణానికి ఆమోదం తెలిపింది. రాజధాని నిర్మాణానికి ఇసుక డీసిల్టేషన్‌కు అనుమతి ఇచ్చింది. హైడెన్సిటీ రెసిడెన్షియల్ జోన్‌కు అంగీకారం తెలిపింది. అమరావతిలో అల్లూరి, అమరజీవి స్మారక చిహ్నాలు ఏర్పాటుకు సీఆర్డీఏ అథారిటీ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.

**- ఏడు అంశాలకు సీఆర్డీఏ ఆమోదం**

రాజధాని పరిధిలో మరో 20,494 ఎకరాల మేర భూ సమీకరణకు అథారిటీ ఆమోదం తెలిపింది. పల్నాడు జిల్లా అమరావతి మండలంలోని వైకుంఠపురం, పెదమద్దూరు, యండ్రాయి, కార్లపూడిలేమల్లే, గుంటూరు జిల్లా తుళ్లూరు మండలంలోని వడ్డమాను, హరిశ్చంద్రపురం, పెదపరిమి గ్రామాల్లో ఈ భూ సమీకరణ చేసేందుకు సీఆర్డీఏ అథారిటీ ఆమోదాన్ని ఇచ్చింది. రాజధానిలో హైడెన్సిటీ రెసిడెన్షియల్ జోన్ సహా మిశ్రమ అభివృద్ధి ప్రాజెక్టులకు ఆర్ఎఫ్‌పీ పిలిచేందుకు ఆమోదాన్ని తెలిపింది.

2లో..

## పేదరికాన్ని జయించే ఆయుధం చదువు మాత్రమే

**-చదువు చెప్పించాలని కమిషనర్‌ను వేడుకున్న నెల్లూరు చిన్నారులు**

**-వారి దీనస్థితిపై స్పందించిన మంత్రి నారా లోకేశ్**

**-పిల్లల విద్యాభ్యాసానికి ఏర్పాట్లు చేయాలని అధికారులకు ఆదేశం**



**అమరావతి (ప్రశ్న న్యూస్)** చదువుకోవాలన్న తపనతో ఇద్దరు చిన్నారులు అధికారులను వేడుకున్న ఘటనపై రాష్ట్ర మంత్రి నారా లోకేశ్ తీవ్రంగా చలించిపోయారు. ఆ పిల్లల విద్యాభ్యాసానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను తక్షణమే ఆదేశించారు. వారి కలలను సాకారం చేసేందుకు ప్రభుత్వం అన్ని విధాలా అండగా నిలుస్తుందని ఆయన భరోసా ఇచ్చారు. వివరాల్లోకి వెళితే,

2లో..

### బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా

## ఎన్.రామచందర్‌రావు బాధ్యతల స్వీకరణ

**- ఎన్నికల హామీలపై నిలదీత**

- హాజరైన కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, ఎంపీ డీకే అరుణ
- గజమాలతో రామచందర్‌రావుకు ఘన సత్కారం
- బాధ్యతల స్వీకరణకు ముందు ఆలయాల్లో ప్రత్యేక పూజలు



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ బీజేపీ అధ్యక్షుడిగా ఎన్‌రామచందర్‌రావు పదవీ బాధ్యతలు చేపట్టారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. పార్టీలో విబేధాలపై మాట్లాడారు. తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఓపెన్ లెటర్ రాశారు. ఎన్నికల హామీల అమలుకు ఇంకా ఎన్ని రోజులు కావాలని నిలదీశారు. ఇప్పటికే ఆరు వందల రోజులు పూర్తి అయ్యాయని హామీలు అమలు చేయకుండా ప్రజలను మోసం చేశారని మండిపడ్డారు. చార్మినార్ భాగ్యలక్ష్మి అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన తర్వాత తెలంగాణ బీజేపీ అధ్యక్షునిగా రామచందర్‌రావు పదవీ బాధ్యతలు చేపట్టారు.

2లో..

### ప్లేస్ నువ్వు చెప్పినా సరే..

# నన్ను చెప్పమన్నా సరే

**- రేవంత్ రెడ్డికి కేటీఆర్ ఛాలెంజ్**

- రైతు సమస్యలపై చర్చకు సిద్ధంగా ఉన్నామన్న కేటీఆర్
- సోమాజిగూడ ప్రెస్ క్లబ్ కు రావాలని సవాల్
- అన్నదాతకు సున్నం పెట్టింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని విమర్శ



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** ఎల్బీస్టేడియంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన సవాల్‌కు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. ఎవరి హయాంలో రైతులకు మేలు జరిగిందో

2లో..

## ఇక రోజుకు 10 గంటలు పని

**- తెలంగాణ ప్రభుత్వం సంచలన నిర్ణయం**

- ఉద్యోగుల పని వేళల పరిమితిని సవరించిన ప్రభుత్వం
- రోజుకు 10 గంటల వరకు పని చేసేందుకు అనుమతిస్తూ ఉత్తర్వులు
- వారంలో పని వేళలు 48 గంటలకు మించరాదని ఉత్తర్వులు




**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలోని వాణిజ్య సంస్థల ఉద్యోగుల పనివేళలను సవరిస్తూ కీలక ఉత్తర్వులు జారీ చేసింది. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ కొత్త నిబంధనల ప్రకారం ఉద్యోగులు రోజుకు పది గంటల వరకు పని చేసేందుకు అనుమతించబడతారు. అయితే వారంలో మొత్తం పనివేళలు 48 గంటలు మించకూడదని కూడా పేర్కొన్నారు. వారం పరిమితిని దాటినట్లయితే

2లో..

### పవన్ కళ్యాణ్‌పై

# పేర్ని నాని ఫైర్

**- కనీసం నీ శాఖ గురించైనా నీకు తెలుసా అని ప్రశ్న**



**అమరావతి (ప్రశ్న న్యూస్)** జనసేన అధినేత, డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పై వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, మాజీ మంత్రి పేర్ని నాని విమర్శలు గుప్పించారు. ప్రధానంగా జల్ జీవన్ మిషన్ అంశంపై ఆయన ప్రశ్నల వర్షం కురిపించారు. "ఆర్భాటంగా ప్రారంభించిన జల్ జీవన్ మిషన్‌లో సోర్సింగ్

2లో..

## కలిసే వచ్చాం.. కలిసే ఉంటాం

**- 20 ఏళ్లకు కలిసిన అన్నదమ్ములు**

2లో..

**- మరాఠా రాజకీయాల్లో ఇంట్రెస్టింగ్ సీన్**



## అలాంటి వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదు

**- సీఎం రేవంత్ రెడ్డి సీరియస్ వార్నింగ్**

- చిన్నారులపై లైంగిక దాడుల నివారణపై హైదరాబాద్‌లో సదస్సు
- మహిళలు, పిల్లల భద్రతకే తమ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందన్న సీఎం
- నేరస్థులను కఠినంగా శిక్షిస్తామని, ఎవరినీ వదిలిపెట్టమని హెచ్చరిక
- భరోసా కేంద్రాల ద్వారా బాధితులకు పూర్తి అండగా నిలుస్తున్నామని వెల్లడి



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** చిన్నారులపై లైంగిక దాడులకు పాల్పడే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలిపెట్టే ప్రసక్తే లేదని, వారికి అత్యంత కఠినమైన శిక్షలు తప్పవని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి హెచ్చరించారు. మహిళలు, చిన్నారుల భద్రతకు తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని ఆయన స్పష్టం చేశారు. హైదరాబాద్‌లో శనివారం "లైంగిక దాడుల బాధిత చిన్నారుల రక్షణ, భద్రత" అనే అంశంపై నిర్వహించిన ఒక సదస్సులో ముఖ్యమంత్రి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, చిన్నారులపై

2లో..

# ఆదాయ సమానత్వంలో భారత్ సత్తా

అసమానతలను కొలిచే 'గిని సూచీ'లో భారత్ అద్భుతమైన ప్రగతి సాధించి, ప్రపంచంలోనే 4వ స్థానంలో నిలిచింది. స్లోవాక్ రిపబ్లిక్, స్లోవేనియా, బెలారస్ మాత్రమే భారత్ కంటే ముందున్నాయి. అమెరికా, చైనాతో పాటు జీ7, జీ20 కూటమిలోని అన్ని అగ్ర దేశాలను భారత్ వెనక్కి నెట్టడం విశేషం. ప్రపంచ బ్యాంకు నివేదిక ప్రకారం, భారత్ 'గిని సూచీ' స్కోరు 25.5గా నమోదైంది. ఇదే సమయంలో చైనా (35.7), అమెరికా (41.8) వంటి దేశాలు భారత్ కంటే చాలా వెనుకబడి ఉన్నాయి. 2011లో 28.8గా ఉన్న 'గిని' స్కోరు ఇప్పుడు గణనీయంగా మెరుగుపడటం, దేశ ఆర్థిక ప్రగతి ఫలాలు ప్రజలందరికీ సమానంగా అందుతున్నాయనడానికి నిదర్శనమని సాంఘిక సంక్షేమ శాఖ ఒక ప్రకటనలో పేర్కొంది. ఈ ఘనత వెనుక దేశంలో పేదరికాన్ని తగ్గించేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న స్థిరమైన విధానాలే ప్రధాన కారణమని ప్రపంచ బ్యాంకు తన నివేదికలో స్పష్టం చేసింది. 2011 నుంచి 2023 మధ్య కాలంలో దేశంలో సుమారు 17.1 కోట్ల మంది తీవ్ర పేదరికం నుంచి బయటపడ్డారని తెలిపింది. ఇదే సమయంలో, రోజుకు 2.15 డాలర్ల ఆదాయాన్ని ప్రామాణికంగా తీసుకుంటే, దేశంలో పేదరికపు రేటు 16.2 శాతం నుంచి కేవలం 2.3 శాతానికి పడిపోయింది. ప్రధాన మంత్రి జన్ ధన్ యోజన ద్వారా 55 కోట్లకు పైగా బ్యాంకు ఖాతాలు తెరవడం, ఆధార్ ద్వారా 142 కోట్ల మందికి ప్రత్యక్ష నగదు బదిలీ (డీబీటీ) సేవలు అందించడం వంటి కార్యక్రమాలు ఈ మార్పునకు దోహదపడ్డాయి. డీబీటీ ద్వారా మార్చి 2023 నాటికి రూ.3.48 లక్షల కోట్లు ఆదా అయినట్లు నివేదిక వెల్లడించింది. వీటితో పాటు, ఆయుష్మాన్ భారత్ కింద 41 కోట్ల మందికి ఆరోగ్య రక్షణ, పీఎం గరీబ్ కల్యాణ్ అన్న యోజన ద్వారా 80 కోట్ల మందికి ఆహార భద్రత కల్పించడం వంటి పథకాలు కూడా ఆదాయ సమానత్వాన్ని పెంచడంలో కీలక పాత్ర పోషించాయి.

# కొందరి చేతుల్లోనే సంపద ఉండకూడదు

ఆయన అభిప్రాయపడ్డారు. నాగ్‌పూర్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో పాల్గొన్న గడ్కరీ దేశ ఆర్థిక వ్యవస్థకు సంబంధించిన పలు కీలక అంశాలను ప్రస్తావించారు. దేశాభివృద్ధిలో వ్యవసాయ రంగం, తయారీ పరిశ్రమల ప్రాధాన్యతను నొక్కి చెప్పారు. అదేవిధంగా, పన్నుల విధానం, మౌలిక సదుపాయాల కల్పనలో ప్రభుత్వ-ప్రైవేట్ భాగస్వామ్యం (పీపీపీ) వంటి విషయాలపై తన అభిప్రాయాలను పంచుకున్నారు. ఈ అంశాలపై చర్చిస్తూనే, ఆర్థిక అసమానతలను తగ్గించడానికి సంపద వికేంద్రీకరణే సరైన మార్గమని ఆయన సూచించారు. దేశంలో పేదలు పెరుగుతున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. సంపద కొద్దిమంది చేతుల్లో పోగుపడుతోందని వ్యాఖ్యానించారు.

# నీరవ్ మోదీ సోదరుడు నేహాల్ మోదీ యూఎస్‌లో అరెస్ట్

పరారీలో ఉన్న ఆర్థిక నేరగాడు నీరవ్ మోదీ సోదరుడు నెహాల్ మోదీని అమెరికా అధికారులు అరెస్ట్ చేశారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ), సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (సీబీఐ) చేసిన అప్పగింత అభ్యర్థన మేరకు ఈ అరెస్ట్ జరిగింది. జూలై 4న నెహాల్ మోదీని అదుపులోకి తీసుకున్నట్టు అమెరికా న్యాయశాఖ భారత అధికారులకు అధికారికంగా తెలియజేసింది. మనీ లాండరింగ్ నిరోధక చట్టం కింద, అలాగే నేరపూరిత కుట్ర ఆరోపణల కింద నెహాల్‌ను భారత్‌కు అప్పగించే ప్రక్రియను ప్రారంభించినట్టు యూఎస్ ప్రాసిక్యూషన్ వెల్లడించింది. ఈ కేసులో తదుపరి విచారణ జూలై 17న జరగనుంది. ఆ సమయంలో నెహాల్ బెయిల్ కోసం దరఖాస్తు చేసుకునే అవకాశం ఉండగా, దానిని తాము తీవ్రంగా వ్యతిరేకిస్తామని యూఎస్ ప్రాసిక్యూషన్ స్పష్టం చేసింది. పీఎన్‌బీ కుంభకోణంలో నెహాల్ మోదీ పాత్ర చాలా కీలకమని భారత దర్యాప్తు సంస్థలు మొదటి నుంచి ఆరోపిస్తున్నాయి. నీరవ్ మోదీ అక్రమంగా సంపాదించిన వేల కోట్ల రూపాయలను డొల్ల కంపెనీల ద్వారా విదేశాలకు తరలించడంలో నెహాల్ సహాయం చేసినట్టు ఈడీ దర్యాప్తులో తేలింది. సుమారు 50 మిలియన్ డాలర్లను రెండు కంపెనీల ద్వారా అందుకుని, వాటిని మనీ లాండరింగ్‌కు ఉపయోగించినట్టు ఆధారాలున్నాయి. కుంభకోణం బయటపడిన తర్వాత దుబాయ్‌లో కీలకమైన డిజిటల్ సాక్ష్యాలైన మొబైల్ ఫోన్లు, సర్వర్‌ను నెహాల్ ధ్వంసం చేశాడని కూడా ఆరోపణలు ఉన్నాయి. బెల్జియం పౌరసత్వం కలిగిన నెహాల్ మోదీ, అతని సోదరుడు నీషల్‌పై భారత ఏజెన్సీల విజ్ఞప్తి మేరకు ఇంటర్‌పోల్ ఇప్పటికే రెడ్ నోటీసులు జారీ చేసింది. ప్రస్తుతం ఈ కేసులో ప్రధాన నిందితుడైన నీరవ్ మోదీ యూకే జైల్లో ఉండగా, మరో నిందితుడు మెహుల్ చోక్సీ ఆంటిగ్వాలో అప్పగింత ప్రక్రియను ఎదుర్కొంటున్నారు. ఇప్పుడు నెహాల్ అరెస్ట్‌తో ఈ కేసు విచారణ మరింత వేగవంతం కానుంది.

# ట్రంప్‌కు మోదీ తలొగ్గుతారు రాసిపెట్టుకోండి

ఈ విమర్శలపై కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పీయూష్ గోయల్ స్పందించారు. అంతర్జాతీయ వాణిజ్య ఒప్పందాల విషయంలో భారత్ పటిష్ఠమైన విధానాలను అనుసరిస్తోందని స్పష్టం చేశారు. గడువులను చూసి కీలక ఒప్పందాలపై తొందరపడబోమని, ఇరు దేశాలకూ ప్రయోజనం చేకూరితేనే ముందుకెళ్తామని ఆయన తెలిపారు. ఈ ఒప్పందంలో భాగంగా వస్త్రాలు, ఆభరణాలు, రొయ్యలు, ప్లాస్టిక్స్ వంటి ఉత్పత్తులపై సుంకాల మినహాయింపును భారత్ కోరుతోంది. మరోవైపు ఎలక్ట్రిక్ వాహనాలు, పారిశ్రామిక వస్తువులు, పాడి ఉత్పత్తులపై సుంకాలు తగ్గించాలని అమెరికా డిమాండ్ చేస్తోంది. అయితే, పాడి, వ్యవసాయ ఉత్పత్తులపై సుంకాలు తగ్గిస్తే దేశీయ రైతుల ప్రయోజనాలు దెబ్బతింటాయనే ఆందోళనల నేపథ్యంలో ఆ డిమాండ్లకు భారత్ అంగీకరించడం లేదు. ఇప్పటికే చర్చల నిమిత్తం అమెరికా వెళ్లిన భారత బృందం తిరిగిరావడంతో జులై 9లోగా ఓ మధ్యంతర ఒప్పందం కుదిరే అవకాశం ఉందని సమాచారం.

# తెలంగాణలో సవాల్ పాలిటిక్స్

రేవంత్ రెడ్డికి కేటీఆర్ పెట్టిన 72 గంటల ప్రెస్ మీట్ టార్గెట్ అయిపోయిన తర్వాత కేసీఆర్ ప్రెస్ మీట్ పెట్టే అవకాశాలు ఉన్నట్లుగా అంచనా వేస్తున్నారు. అయితే ఇలాంటి చర్చలకు అసెంబ్లీ కరెక్ట్ గా ఉంటుందన్న అభిప్రాయం వినిపిస్తోంది. బీఆర్ఎస్ ముందుకు వస్తే అసెంబ్లీ ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేస్తామని రేవంత్ పదే పదే సవాల్ చేస్తున్నారు. అలాంటి సమయంలో విడిగా ప్రెస్ మీట్ పెడితే ప్రయోజనం ఉంటుందా అని కాంగ్రెస్ వర్గాలు ప్రశ్నిస్తున్నాయి. అసెంబ్లీలో పోటాపోటీగా జరిగే సమావేశాలు, చర్చల్లో ఏది నిజమో ఏది అబద్ధమో బయటపడుతుంది. అసెంబ్లీలో ఒక వేళ బీఆర్ఎస్ నేతలు తగిన సమయం ఇవ్వకపోతే ఆ విషయాన్ని ప్రజలు చూస్తారు. మరి ఎందుకు బీఆర్ఎస్ పార్టీ ప్రెస్ మీట్లకు ప్రెస్ క్లబ్ చర్చలకు సవాల్ చేస్తుందన్నది కాంగ్రెస్ వర్గాల ప్రశ్న. ఈ సవాళ్ల రాజకీయం ఎన్ని రోజులు ఉంటుందో కానీ తెలంగాణ పాలిటిక్స్ మాత్రం హాట్ హాట్ గా ఉంటున్నాయి.

# కలిసే వచ్చాం.. కలిసే ఉంటాం

## - 20 ఏళ్లకు కలిసిన అన్నదమ్ములు
## - మరాఠా రాజకీయాల్లో ఇంట్రెస్టింగ్ సీన్

ముంబై (ప్రశ్న న్యూస్) మరాఠా రాజకీయాల్లో శనివారం ఆసక్తికరమైన, అరుదైన ఘటన చోటుచేసుకుంది. ఎప్పుడో 20 ఏళ్ల క్రితం విడిపోయిన అన్నదమ్ములు ఇప్పుడు ఒక్కటయ్యారు. వారే ఉద్ధవ్ ఠాక్రే, రాజ్ ఠాక్రే. ముంబయి వేదికగా శనివారం వాయిస్ ఆఫ్ మరాఠీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి అన్నదమ్ములు ఉద్ధవ్ ఠాక్రే, రాజ్ ఠాక్రే కలిసి హాజరయ్యారు. మహారాష్ట్రలో హిందీని మూడో భాషగా అమలు చేయాలని మహారాష్ట్ర ప్రభుత్వం తొలుత భావించింది. అయితే విమర్శలు రావటంతో త్రిభాషా విధానం అమలు ఉత్తర్వులను ఉపసంహరించుకోవాలని తాజాగా నిర్ణయించింది. ఈ నేపథ్యంలో ఇది ప్రతిపక్షాల విజయమంటూ ముంబయిలో శనివారం వాయిస్ ఆఫ్ మరాఠీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శివసేన యూబీటీ నేత ఉద్ధవ్ ఠాక్రే, మహారాష్ట్ర నవ నిర్మాణ్ సేన అధినేత రాజ్ ఠాక్రే కుటుంబసమేతంగా హాజరయ్యారు. ఒకే వేదికపై కనిపించడం మాత్రమే కాదు విభేదాలను పక్కనపెట్టి ఆప్యాయంగా కనిపించారు. దీంతో రెండు పార్టీ శ్రేణులు సంబరపడుతున్నాయి. మరోవైపు 2005లో ఉద్ధవ్ ఠాక్రే, రాజ్ ఠాక్రే విడిపోయారు. అయితే సుమారు 20 ఏళ్ల తర్వాత కలుసుకోవటం మరాఠా రాజకీయాల్లో ఆసక్తికర చర్చకు దారితీసింది. ఇక ఈ కార్యక్రమంలో రాజ్ ఠాక్రే ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.

తమను కలిపేందుకు బాల్ ఠాక్రే ఎంతో ప్రయత్నించినా సాధ్యం కాలేదని దేవేంద్ర ఫడ్నవీస్ కలిపారంటూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. బాల్ ఠాక్రే సైతం చేయలేకపోయిన పనిని మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడణవీస్ చేశారంటూ రాజ్ ఠాక్రే సెటైర్లు వేశారు. మహారాష్ట్రకు వ్యతిరేకంగా ఫడ్నవీస్ నిర్ణయం తీసుకోవడం ద్వారా తమను తిరిగి కలిపారని ఆ రకంగా అనుకోకుండానే తమని ఒకే వేదిక పైకి చేర్చారన్నారు. మహారాష్ట్ర ఐక్యత విషయంలో ఇకపై తాము ఎప్పటికీ ఒక్కటిగానే ఉంటామని రాజ్ ఠాక్రే ప్రకటించారు. ఈ క్రమంలోనే కేంద్రం తీరుపై విమర్శలు గుప్పించారు. తమకు హిందీపై ఎలాంటి వ్యతిరేకత లేదన్న రాజ్ ఠాక్రే బలవంతంగా రుద్దాలని చూస్తే ఒప్పుకోమని అన్నారు. దేశంలో ఎక్కడా లేని విధానాన్ని మహారాష్ట్రపై రుద్దుతామంటే ఏం జరుగుతుందో కేంద్ర ప్రభుత్వం ఇకనైనా గుర్తుపెట్టుకోవాలని సూచించారు. మరోవైపు ఇద్దరం కలిసే ఇక్కడకు వచ్చామని ఇకపై కలిసే ఉంటామని మాజీ సీఎం ఉద్ధవ్ ఠాక్రే స్పష్టం చేశారు. మరోవైపు ఇరవై ఏళ్ల పాటు వేర్వేరుగా ఉన్న అన్నదమ్ములు కలిసి పోవటంతో ఇప్పుడు మరాఠా రాజకీయాల్లో ఆసక్తికర చర్చ జరుగుతోంది. శివసేన (యూబీటీ), మహారాష్ట్ర నవనిర్మాణ్ సేన ఇకపై కలిసే ఎన్నికల్లో పోటీ చేస్తాయా అనేది ఆసక్తికరంగా మారింది.

# మూడేళ్లలో అమరావతి నిర్మాణం పూర్తి

మందడం, రాయపూడి, పిచుకలపాలెంలలో ఫైనాన్స్, స్పోర్ట్స్ సిటీల్లోని దాదాపు 58 ఎకరాల్లో ఈ హైడెన్సిటీ రెసిడెన్షియల్ జోన్, మిశ్రమ అభివృద్ధి ప్రాజెక్టుల నిర్మాణానికి ఆర్ఎఫ్‌పిని ఆహ్వానించేందుకు సీఆర్డీఏకు అనుమతి ఇచ్చింది. అలాగే అమరావతిలో నిర్మించే ఫైవ్ స్టార్ హోటళ్లకు సమీపంలో అంతర్జాతీయ ప్రమాణాలతో కన్వెన్షన్ సెంటర్ల నిర్మాణం కోసం సీఆర్డీఏ చేసిన ప్రతిపాదనలకు సీఆర్డీఏ అథారిటీ ఆమోదాన్ని తెలిపింది. మందడంలో వివాంతా, హిల్టన్ హోటల్స్, తుళ్లూరులో హయత్ రీజెన్సీ, లింగాయపాలెం నోవోటెల్ సమీపంలో ఈ కన్వెన్షన్ సెంటర్ల నిర్మాణానికి 2.5 ఎకరాల చొప్పున కేటాయిస్తూ అథారిటీ నిర్ణయం తీసుకుంది. క్వాలిటీ బేస్డ్ సెలెక్షన్ ప్రాతిపదికన ఈ కన్వెన్షన్ సెంటర్ల నిర్మాణానికి అథారిటీ ఆమోదం తెలియచేసింది.

### - రాజధాని పనులకు కృష్ణా నది నుంచే ఇసుక

రాజధాని అమరావతిలో జరుగుతున్న నిర్మాణ పనులకు కృష్ణానది నుంచే ఇసుకను డ్రెడ్జింగ్ చేసుకునేందుకు సీఆర్డీఏకి అనుమతి మంజూరు చేసింది. ప్రస్తుతం రాజధానిలో రూ.49,040 కోట్ల విలువైన పనులు జరుగుతున్న రీత్యా రానున్న రెండేళ్లలో వివిధ ప్రాజెక్టులకు 160 లక్షల క్యూబిక్ మీటర్ల ఇసుక అవసరం అవుతుందని సీఆర్డీఏ అంచనా వేసింది. రాజధాని నిర్మాణానికి అవసరం అయ్యే ఇసుకను ప్రకాశం బ్యారేజీ ఎగువన డీసిల్టింగ్ చేసుకునేందుకు అనుమతి ఇవ్వాలని జలవనరుల శాఖను సీఆర్డీఏ కోరింది. రెండేళ్ల పాటు రాజధాని ప్రాజెక్టులకు అవసరమైన ఇసుకను తవ్వుకునేందుకు సీఆర్డీఏ అథారిటీ ఆమోదాన్ని తెలియచేసింది. ఇసుక డీసిల్టేషన్ ప్రక్రియకు రూ.286 కోట్ల మేర వ్యయం కానున్నట్టు అథారిటీ సమావేశంలో అధికారులు తెలిపారు.

### - రాజధానిలో వివిధ సంస్థలకు భూ కేటాయింపులు

అమరావతి రాజధానిలో వివిధ సంస్థలకు భూ కేటాయింపులపై మంత్రుల సబ్ కమిటీ తీసుకున్న నిర్ణయాలకు కూడా సీఆర్డీఏ అథారిటీ ఆమోదాన్ని తెలిపింది. సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్‌కు 2 ఎకరాలు, జూలాజికల్ సర్వే ఆఫ్ ఇండియాకు 2 ఎకరాలు, స్టేట్ ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబ్‌కు 5 ఎకరాలు, ఆంధ్రప్రదేశ్ కో ఆపరేటివ్ బ్యాంకు లిమిటెడ్‌కు 0.495 ఎకరాలు, పుల్లెల గోపీచంద్ బ్యాడ్మింటన్ అకాడెమీకి 12 ఎకరాలు, ఎంఎస్‌కే ప్రసాద్ ఇంటర్నేషనల్ క్రికెట్ అకాడెమీకి 12 ఎకరాలు కేటాయిస్తూ సీఆర్డీఏ అథారిటీ అమోదం ఇచ్చింది. అలాగే ఆదాయపు పన్ను శాఖకు 2 ఎకరాలు, ఏపీ గ్రామీణ బ్యాంక్‌కు 2 ఎకరాలు, సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు 0.40 ఎకరాలు, ఎస్‌ఐబీకి 0.50 ఎకరాలు, బ్యూరో ఆఫ్ ఇమ్మిగ్రేషన్‌కు 0.50 ఎకరాలు, కిమ్స్ ఆస్పత్రి, మెడికల్ కళాశాలకు 25 ఎకరాలు, భారతీయ జనతా పార్టీ కార్యాలయం నిర్మాణం కోసం 2 ఎకరాలను, బాసిల్ వుడ్స్ ఇంటర్నేషనల్ స్కూల్‌కు 4 ఎకరాలను కేటాయించేందుకు సీఆర్డీఏ అథారిటీ ఆమోదాన్ని ఇచ్చింది. అలాగే గ్యాస్ అథారిటీ ఆఫ్ ఇండియా లిమిటెడ్, అంబికా గ్రూప్‌లకు గతంలో కేటాయించిన 1.40 ఎకరాలను రద్దు చేస్తూ అథారిటీ నిర్ణయం తీసుకుంది. రాజధాని ప్రాంతంలోని మంగళగిరి సమీపంలో ఈ-15 రహదారిపై నాలుగులేన్ల ఆర్వోబీ నిర్మాణానికి సీఆర్డీఏ అథారిటీ ఆమోదాన్ని తెలియచేసింది.

### - అమరావతిలో అల్లూరి, అమరజీవి స్మారక చిహ్నాలు

రాజధాని అమరావతిలో స్ఫూర్తినిచ్చేవారి స్మారక చిహ్నాలను ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఈ మేరకు మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు, అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహాలను ఏర్పాటు చేయాల్సిందిగా అధికారులకు సూచనలు చేశారు. వివిధ ప్రాంతాల్లో నిర్మించే ఎకో పార్కులకూ మంచి పేర్లను పెట్టాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. కొత్త ప్రాజెక్టుల కోసం అధికారులు ఎలాంటి బేషజాలు లేకుండా ప్రయత్నాలు చేయాలని సూచించారు. అమరావతి రాజధాని రాష్ట్ర ప్రజల సెంటిమెంట్ అని, గతంలో రాష్ట్ర సచివాలయం వేగంగా రికార్డు సమయంలో నిర్మించామని, అదే స్ఫూర్తితో పనులు పూర్తి చేయాలని అన్నారు. అమరావతిలో ఎయిర్ పోర్టు నిర్మాణం విషయంలో కేంద్రంతో సంప్రదింపులు చేయాలని అధికారులకు సీఎం సూచించారు. రాజధానిలో నిర్మించతలపెట్టిన ఏ ప్రాజెక్టూ ఆలస్యం కాకుండా చూడాలన్నారు. కొత్తగా వచ్చే ప్రాజెక్టులకు అనుమతులను వేగవంతంగా ఇవ్వాలని సీఎం స్పష్టం చేశారు. నిర్మాణ పనులు సరిగ్గా చేయని సంస్థలకు నోటీసులు ఇచ్చి వివరణ తీసుకోవాలని, గడువులోగా పూర్తి చేసేలా నిర్దేశించాలని ముఖ్యంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు.

# పేదరికాన్ని జయించే ఆయుధం చదువు మాత్రమే

నెల్లూరు నగరంలోని వీఆర్ స్కూలు వద్ద పెంచలయ్య, వెంకటేశ్వర్లు అనే ఇద్దరు చిన్నారులు తమను బడిలో చేర్పించాలంటూ కమిషనర్‌ను ప్రాధేయపడ్డారు. ఈ విషయం మీడియా ద్వారా వెలుగులోకి రావడంతో మంత్రి లోకేశ్ దృష్టికి వెళ్లింది. ఈ ఘటనపై ఆయన సోషల్ మీడియా వేదికగా స్పందించారు. "చిన్నారులు తమకు చదువు చెప్పించాలని కమిషనర్‌ను ప్రాధేయపడటం నన్ను కదిలించింది. వారి చదువుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాల్సిందిగా అక్కడి అధికారులను ఆదేశించాను" అని ఆయన తన పోస్టులో పేర్కొన్నారు. పేదరికం నుంచి బయటపడటానికి విద్య ఒక్కటే బలమైన సాధనమని లోకేశ్ అభిప్రాయపడ్డారు. జీవితంలో ఉన్నత స్థానాలకు చేరాలన్న కసి, పట్టుదల ఉంటే ఎలాంటి కష్టాలనైనా అధిగమించవచ్చని ఆయన అన్నారు. ఈ చిన్నారుల ఆశయ సాధనకు ప్రభుత్వం పూర్తి మద్దతు ఇస్తుందని స్పష్టం చేశారు. ఈ మేరకు ఓ వెబ్‌సైట్‌లో వచ్చిన కథనాన్ని కూడా ఆయన తన పోస్టుతో పాటు పంచుకున్నారు.

# బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్.రామచందర్‌రావు బాధ్యతల స్వీకరణ

ఆయనతోపాటు కేంద్రమంత్రి కిషన్‌రెడ్డితోపాటు ఇతర సీనియర్ నేతలు ఉన్నారు. పార్టీలో ఎలాంటి బేధాభిప్రాయాలు లేవని మీడియాతో మాట్లాడుతూ చెప్పారు. అంతా ఒకటేనని చెప్పుకొచ్చారు. కష్టపడే వాళ్లకు గుర్తింపు ఉంటుదని చెప్పడానికి తనకు వచ్చిన పదవే ఎగ్జాంపుల్ అన్నారు. పార్టీకి రాజీనామా చేస్తున్న వారిపై స్పందించిన రామచందర్‌రావు బీజేపీ విధానాలు నిర్ణయాలు నచ్చనివారు వెళ్లిపోవడం వల్ల జరిగే నష్టమేమీ లేదని అన్నారు. పార్టీలో పార్టీ పటిష్ఠానికి పనిచేసే వాళ్లకు కచ్చితంగా గుర్తింపు ఉంటుందని హామీ ఇచ్చారు. బీజేపీలో ఎలాంటి విభేదాలు లేవని అంతా కలిసికట్టుగానే ఉన్నామని తెలిపారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయడం చేతకాక ప్రత్యర్థులపై నెపాన్ని నెట్టేసే ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు రామచందర్‌రావు. అసెంబ్లీలో బీసీ బిల్లుకు తమ పార్టీ ఎమ్మెల్యేలు మద్దతు ఇచ్చారని గుర్తు చేశారు. సీఎం రేవంత్ రెడ్డితో రాజీనామా చేయించి బీసీని ఆ ఛైర్‌లో కూర్చోబెడితే తాను రాజీనామాకు సిద్ధమని రామచందర్‌రావు సవాల్ చేశారు. పార్టీ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎన్నికల హామీలపై నిలదీస్తూ లెట్ రాశారు. బీజేపీని, కేంద్ర ప్రభుత్వాన్ని బద్నాం చేయడం మానేసి ఎన్నికల హామీలపై ఫోకస్ చేయాలని హితవుపలికారు. అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో ఎన్నికల హామీలు అమలు చేస్తామని ప్రచారం చేసిన కాంగ్రెస్ ఇంత వరకు ఆ పని చేయలేదన్నారు. జాబ్ క్యాలెండర్ ప్రకటించి ఏటా రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామనే హామీ సంగతేంటని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రకటించిన 6 గ్యారంటీలను నమ్మి ఓటు వేశారని రామచందర్‌రావు అన్నారు. ఆరు గ్యారంటీలను వందల రోజుల్లో అమలు చేస్తామని చెప్పి ఆరు వందల రోజులైనా అమలు చేయలేదు ఎందుకని ప్రశ్నించారు. సంక్షేమ పథకాల పేరుతో ఊరూరా ప్రచారం చేసిన రేవంత్ రెడ్డి, భట్టి విక్రమార్క ఒక్క గ్యారంటీ కూడా అమలు చేయలేదన్నారు. ఫ్రీ బస్ మినహా ఒక్కటంటే ఒక్క హామీ అమలు కాలేదని విమర్శించారు. ఇచ్చిన హామీలు అమలు చేసే వరకు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీస్తూనే ఉంటామన్నారు రామచందర్‌రావు.

# పవన్ కళ్యాణ్‌పై పేర్ని నాని ఫైర్

కెపాసిటీ పెంచే చర్యలు తీసుకున్నారా పవన్ కళ్యాణ్ గారు? కొత్త చెరువులు తవ్వడం, బ్యాలెన్సింగ్ రిజర్వాయర్లు నిర్మించడం, సర్వీస్ రిజర్వాయర్లు మంజూరు చేయడం వంటివి ఏదైనా జరిగాయా? లేదంటే ఇప్పుడున్న మౌలిక సదుపాయాల నుంచే ఇంటింటికీ నీళ్లు ఇస్తామంటారా?" అని నాని నిలదీశారు. వైఎస్ జగన్ ని అధికారంలోకి రానివ్వను అనడానికి మీరు ఎవరు?, ఏడాది కాలంగా డిప్యూటీ సీఎం పదవిలో ఉన్న మీరు ప్రజల కోసం ఏం చేశారని ప్రశ్నించారు. చంద్రబాబు కోసం మాత్రమే బయటికి వస్తున్నాడు. ఫ్యామిలీతో హెలికాప్టర్ ఎక్కి తిరగడం తప్ప రాష్ట్రానికి ఆయన చేసినది ఏమీ లేదు," అని నిప్పులు చెరిగారు. పవన్ కళ్యాణ్‌కు బుల్లెట్ ప్రూఫ్ కారు కావాలి కానీ, అదే సమయంలో మహిళల రక్షణ మాత్రం పట్టడం లేదంటూ ఆయన విమర్శించారు. పోలీసులను ప్రజల రక్షణకు కాకుండా, వైఎస్సార్‌సీపీ నేతలపై కక్ష సాధింపుకు వినియోగిస్తున్నారని ఆరోపించారు. ప్రస్తుతం పేర్ని నాని వ్యాఖ్యలు ఇప్పుడు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమయ్యాయి.

# అలాంటి వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదు

జరిగే లైంగిక హింసను సమాజంలో ప్రతి ఒక్కరూ ముక్తకంఠంతో ఖండించాలని పిలుపునిచ్చారు. బాధితులకు అండగా నిలిచేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన భరోసా కేంద్రాలు ఎంతో కీలక పాత్ర పోషిస్తున్నాయన్నారు. వాటి ద్వారా బాధితులకు పూర్తి భద్రత, సహకారం అందిస్తున్నామని వివరించారు. ప్రస్తుత డిజిటల్ యుగంలో ప్రజలు, ముఖ్యంగా యువత సోషల్ మీడియా వాడకం విషయంలో చాలా అప్రమత్తంగా ఉండాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. ఈ కీలకమైన సదస్సులో సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, హైకోర్టు న్యాయమూర్తులు, డీజీపీ జితేందర్, ఇతర ఉన్నత పోలీసు అధికారులు పాల్గొన్నారు.

# ఇక రోజుకు 10 గంటలు పని

యాజమాన్యాలు తప్పనిసరిగా ఉద్యోగులకు ఓవర్‌టైమ్ వేతనం చెల్లించాలని ఉత్తర్వుల్లో స్పష్టంగా పేర్కొన్నారు. ఇది ఉద్యోగుల శ్రమకు తగిన ప్రతిఫలం లభించేలా చూస్తుంది. అంతేకాకుండా రోజులో ఆరు గంటల పని తర్వాత కనీసం అరగంట విశ్రాంతి ఇవ్వడం తప్పనిసరిగా పేర్కొన్నారు. విశ్రాంతి సమయంతో కలిపి, ఒక ఉద్యోగిని పన్నెండు గంటల కంటే ఎక్కువ పని చేయించరాదని ప్రభుత్వం ఆదేశించింది. ఈ నిబంధనలు ఉద్యోగుల ఆరోగ్యం, భద్రతకు ప్రాధాన్యతనిస్తూ, వారి పని జీవిత సమతుల్యతకు భరోసా కల్పిస్తాయనడంలో ఎలాంటి సందేహం లేదు. ఈ పనివేళల సవరణ, వ్యాపార కార్యకలాపాలను సులభతరం చేయాలనే ప్రభుత్వ సంకల్పంలో భాగంగా వచ్చింది. ఇది పెట్టుబడులను ఆకర్షించడానికి, వ్యాపార విస్తరణకు అనుకూలమైన వాతావరణాన్ని సృష్టించడానికి దోహదపడుతుంది. గతంలో పనివేళలపై ఉన్న కొన్ని కఠిన నిబంధనలు వ్యాపారాలకు ఇబ్బందికరంగా మారేవని, ఈ సవరణల ద్వారా ఆ అడ్డంకులు తొలగిపోతాయని వ్యాపార వర్గాలు ఆశిస్తున్నాయి.

### కార్మికుల ప్రయోజనాల కోసం..

అయితే ఈ మార్పులు ఉద్యోగుల హక్కులకు భంగం కలిగించకుండా, వారి శ్రేయస్సును కాపాడేలా పటిష్టమైన అమలు యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలని కార్మిక సంఘాలు కోరుతున్నాయి. పనివేళల పరిమితి, ఓవర్‌టైమ్ చెల్లింపు, విశ్రాంతి సమయాలపై పారదర్శకత, పర్యవేక్షణ చాలా అవసరం. ఈ నూతన నిబంధనలు తెలంగాణలో పారిశ్రామిక, వాణిజ్య రంగాల వృద్ధికి దోహదపడతాయని, అదే సమయంలో కార్మికుల ప్రయోజనాలను కూడా కాపాడతాయని ప్రభుత్వం ఆశిస్తోంది. ఈ సంస్కరణలు రాష్ట్రంలో ఉద్యోగుల హక్కులు, వ్యాపార వృద్ధి మధ్య సమతుల్యతను సాధించడంలో కీలక పాత్ర పోషించనున్నాయి.

# ట్రంప్‌కు మోదీ తలొగ్గుతారు రాసిపెట్టుకోండి

చర్చించేందుకు తాను సిద్ధమని ప్రకటించారు. రాష్ట్రంలో ఏ ప్రాంతంలోనైనా చర్చకు రెడీ అని ప్రకటించారు. అసెంబ్లీలోనైనా చర్చిద్దామని పిలుపునిచ్చారు. ఇంకా కావాలంటే సోమాజిగూడలోని ప్రెస్‌క్లబ్‌లో అయితే మరీ మంచిదన్నారు. ఈ ఉదయం తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడిన కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. రైతుల సంక్షేమంపై చర్చించేందుకు రేవంత్ రెడ్డికి 72 గంటల సమయం ఇచ్చారు కేటీఆర్. చేసినవాటిపై ప్రిపేర్ అయ్యేందుకు ఈ టైంలో ఇచ్చినట్టు పేర్కొన్నారు. "8వ తేదీ ఉదయానికి ప్రెస్‌క్లబ్‌లో ఉంటాను. రేవంత్ రెడ్డి ఒక్కడు వస్తారో, మంత్రివర్గాన్ని తీసుకొస్తారో వాళ్ల ఇష్టం. కార్యకర్తలతో వచ్చినా రెడీ. రేవంత్ రెడ్డికి కుర్చీ వేసి పెడతాం. ఆయన కోసం ఎదురు చూస్తాం. అక్కడ కాదు అనుకుంటే రాష్ట్రంలో ఎక్కడైనా నేను చర్చకు సిద్ధమే. అసెంబ్లీలోనా, లేదా కొండారెడ్డి పల్లెలో, చింతమడకలో ఎక్కడైనా సిద్ధంగా ఉన్నాం." అని సవాల్ చేశారు. ప్లేస్, టైమ్, డేట్ అన్ని సీఎం ఇష్టం.. మేం ఎప్పుడైనా సిద్ధమే అంటున్నారు కేటీఆర్. బేసిన్‌కు, బేసిక్‌కు తేడా తెలియని వ్యక్తి రేవంత్ రెడ్డి అని అలాంటి వ్యక్తి సీఎంగా ఉన్నారని వ్యంగ్యాస్త్రాలు సంధించారు. రేవంత్‌కు కేసీఆర్ అవసరం లేదని తాము చాలంటూ చెప్పుకొచ్చారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో నీళ్లు, నిధులు, నియామకాల కోసం పోరాటం చేశామని గుర్తు చేశారు. ఇప్పుడు కూడా ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి నీళ్లు ఆంధ్రాకు, నిధులు ఢిల్లీకి, ఆయన సన్నిహితులకు నియామకాలు చేస్తున్నారని ఎద్దేవా చేశారు. దేశంలో ఎవరూ రైతులకు చేయని విధంగా తెలంగాణలో రైతులకు కేసీఆర్ మేలు చేశారని కేటీఆర్ గుర్తు చేశారు. ప్రపంచస్థాయిలో గుర్తింపు లభించిందని తెలిపారు. వాటి గురించి తెలంగాణలో ఏ చిన్న పిల్లాడిని అడిగినా చెబుతారని అన్నారు. చేసింది చెప్పుకోలేని రేవంత్ రెడ్డి సభ పెట్టి బూతులు తిడుతూ ఛాలెంజ్‌లు విసురుతున్నారని మండిపడ్డారు. హామీలు అమలు చేయడం లేదని అడిగితే విమర్శలు చేసే రేవంత్ రెడ్డి బనకచర్లతో గోదావరి తరలించుకుపోతున్నా గట్టిగా అగడం లేదని అన్నారు. ఇదంతా ప్రజలు గమనిస్తున్నారని పేర్కొన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఎరువుల కోసం రైతులు క్యూలో నిల్చుంటున్నారని తెలిపారు. ఈ ప్రబుత్వానికి ఎరువుల పంపిణీ కూడా చేతకావడం లేదని విమర్శించారు. "తెలంగాణలో రైతు బంధు విప్లవాత్మక స్కీం. రైతు బంధుపై ఆక్స్‌ఫర్డ్‌లో చెబితే ఆశ్చర్యపోయారు. అలాంటిది ఎరువులు కూడా ఇవ్వలేని ముఖ్యమంత్రి మమ్మల్ని విమర్శిస్తారా.? ఇందిరమ్మ రాజ్యంలో చెరువులు ఎండిపోతే మేము కళకళలాడేలా చేశాం. చంద్రబాబు రైతులు గొంతు కోస్తున్నా జల దోపిడీని సీఎం రేవంత్ రెడ్డి అడ్డుకోలేకపోతున్నారు. ఫ్లోరైడ్ మహమ్మరిని కేసీఆర్ తరిమికొట్టలేదా.? తెలంగాణ ఏర్పాటైన కొత్తలోనే రూ.30వేల కోట్ల రైతు రుణమాఫీ చేశాం. కేసీఆర్ నేతృత్వంలో తెలంగాణ రూపురేఖలు మార్చాం" అని కేటీఆర్ చెప్పుకొచ్చారు.

# బీబీకా ఆలంను దర్శించుకున్న మంత్రులు

**హైదరాబాద్** మోహర్రం సంతాప దినం 10వ రోజు ఆదివారం నాడు ఏనుగు పై బీబీ క అలం ఉరిగింపు కు అన్ని ఏర్పాట్లు పూర్తి అయ్యాయి. శనివారం నాడు ష్ర మంత్రి పొన్నం ప్రభాకర్ మైనారిటీ శాఖ మంత్రి లక్ష్మణ్ కుమార్ తో కలిసి బీబీ కా అలవ లోని బీబీ క అలంను దర్శించుకొని ధట్టిలు సమర్పించి, ఏర్పాట్లను పరిశీలించారు.

జూలై 6, ఆదివారం డబీర్ పుర లోని బీబీ కా అలవ నుండి ఏనుగు పై బీబీ క అలం ఊరేగింపు ప్రారరంభం అయ్యి షేక్ ఫైజ్ కామన్, యాకుత్పురా, కోట్ల అలీ జా, సర్దార్ మహల్, చార్మినార్, గుల్జార్ హౌస్, పంజే షా, మండి మిరాలం, పురాని హావేలి, దరూల్ శిఫ, మీదుగా చదర్ఘాట్ వరకు కొనసాగుతుంది.

# వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులతో జిల్లా కలెక్టర్ హైమావతి సమీక్ష

**సిద్దిపేట** ఆయిల్ ఫెడ్, వ్యవసాయ మరియు ఉద్యానవన శాఖ అధికారులతో జిల్లా కలెక్టర్ హైమావతి సమీక్షా నిర్వహించారు, ముందుగా జిల్లా ఉద్యానవన శాఖ అధికారి సువర్ణజిల్లాలో ఇప్పటి వరకు 12339 ఎకరాల్లో ఆయిల్ ఫాం సాగవుతుందని అలాగే 2025-26సంవత్సరానికి గాను 6500ఎకరాల లక్ష్యం పెట్టుకొని ఇప్పటివరకు 3400 ఎకరాలు 847 మంది రైతులను గుర్తించడం జరిగిందన్నారు. 258 రైతుల నుండి 1901 ఎకరాల డిడి కలెక్షన్, ని 61 రైతుల నుండి 350 ఎకరాల మొక్కలు పెట్టమని అన్నారు.. జిల్లాలో ఆయిల్ ఫామ్ పంట 1850 టన్నుల గెలలు కటింగ్ చేసి ఖమ్మం జిల్లా అశ్వారావుపేట లో ఉన్న ఫ్యాక్టరీ పంపినట్లు తెలిపారు.

ఈ సమావేశం లో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ. ఫార్మసీ రిజిస్ట్రీ పూర్తి చేసి జిల్లా రైతులకు కేంద్రం అందించే అన్ని సౌలభ్యాలు అందేలా పని చెయ్యాలని ఆదేశించారు. జిల్లాలో పర్టిలైజర్ దుకాణాల పర్యవేక్షణ సైతం పూర్తి చెయ్యాలని ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆయిల్ ఫాం సాగు అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుందని జిల్లాకు ఇచ్చిన 6500 ఎకరాల లక్ష్యాన్ని తప్పనిసరిగా పూర్తి చెయ్యాలి. క్షేత్ర స్థాయులో అధికారులు రైతుల ఇంటికి వెళ్ళి ఆయిల్ పాం వల్ల కలిగే లాభాలు తెలుపి ప్రేరణ కల్పించాలి. గ్రామాల్లో అయిల్ ఫాం సాగు గుర్చి పెద్ద ఎత్తున ప్రచారం చెయ్యాలి. రైతులకు ఆయిల్ ఫాం గుర్చి వివరంగా తెలియడం కోసం ఇది వరకు ఆయిల్ ఫాం పంట వేసి లాభాలను ఆర్జించిన రైతులను మరియు ఆయా పంటలను క్షేత్ర స్థాయులో విక్షించేందుకు చర్యలు తీసుకోవాలని అదికారులకు తెలిపారు. ఆయిల్ పాం సాగులో దశలు రైతులను ఎంపిక చెయ్యడం, డిడి కలెక్షన్లు, మార్కింగ్, డ్రిప్ ఫిట్టింగ్, మొక్కలు పెట్టడం అనే పక్రియను వెంటవెంటనే పూర్తి చెయ్యాలి. పెద్ద భూస్వాములనే కాకుండా చిన్న, సన్న కారు రైతులను కూడా ఆయిల్ ఫాం వైపు మళ్ళించాలి. ప్రోగ్రెస్ తక్కువ ఉన్న క్లస్టర్ లలో ఈ సీజన్ పంట పూర్తైన తర్వాత రైతులను గుర్తించాలి. ఆయిల్ ఫైడ్ అధికారులు ఇదివరకు వేసిన రైతులను ఒక ప్రణాళిక ప్రకారం తరచు కలిసి వారి యొక్క అనుభవాలను, సమస్యలు, ఇతరత్రా విషయాల గూర్చి చర్చించాలని తెలిపారు. వ్యవసాయ శాఖ, ఉద్యాన వన శాఖ, ఆయిల్ ప్రేడ్ కార్పొరేషన్ అధికారులు రైతు వేదిక మరియు డివిజన్ స్థాయిలో సమావేశాలు నిర్వహించి రైతులు ప్రోత్సహించాలని కలెక్షన్ సెంటర్ సైతం ప్రోగ్రెస్ ఉండేలా చూసుకోవాలని అందరు సమన్వయంతో 100% పూర్తి లక్ష్యాన్ని చేరేవిధంగా పని చేయ్యాలని అదికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో ఆయిల్ ఫైడ్ జాయింట్ డైరెక్టర్ సునీత, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి రాధిక, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి సువర్ణ, ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ మేనేజర్ శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మృతి చెందిన పోలీసు కుటుంబానికి 'చేయూత' అందజేత

**విజయనగరం** మృతి చెందిన పోలీసు కుటుంబానికి 'చేయూత'గా రూ.1,47,300/-ల చెక్ ను జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ అందజేసారు.. జిల్లా పోలీసుశాఖలో ఆర్మ్ డ్ రిజర్వు విభాగంలో కానిస్టేబులుగా పని చేసి, ఇటీవల అనారోగ్యకారణంతో మృతి చెందిన ఎం. సత్తిబాబు కుటుంబానికి చేయూత'ను అందించేందుకు జిల్లా పోలీసుశాఖలో పని చేసే పోలీసు అధికారులు, సిబ్బంది అందించిన రూ.1,47,300/-ల చెక్ ను అతని సతీమణి బి.రాజేశ్వరికి జిల్లా పోలీసు కార్యాలయంలో అందజేసారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, ఐపిఎస్ మాట్లాడుతూ - పోలీసుశాఖలో పని చేస్తూ ప్రమాదవసాత్తు లేదా అనారోగ్యంతో మరణించిన పోలీసు కుటుంబాలను ఆర్ధికంగా ఆదుకొనేందుకు స్వచ్చందంగా ముందుకు వచ్చి, కొంత నగదును ప్రోగు చేసి, వారి కుటుంబాలకు "చేయూత" గా అందజేయడం అభినందనీయమన్నారు. ఈ తరహా చర్యలు చేపట్టడం వలన పోలీసు ఉద్యోగుల్లో ఐకమత్యం పెరగడంతోపాటు, వారి కుటుంబాలకు అండగా ఉన్నామన్న భరోసా లభిస్తుందని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ పి.సౌమ్యలత, ఆఫీసు సూపరింటెండెంట్ టి. రామకృష్ణ మరియు పోలీసు కుటుంబ సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

# బడి బస్సులు భద్రమేనా.?

- నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న బస్సులు
- ఫిట్నెస్ లేకున్నా రోడ్లపైకి వాహనాలు - నామమాత్రంగా రక్షణ చర్యలు
- బస్సు ఫిట్గా లేకున్నా ఉన్నట్టు సర్టిపై - పాఠశాల బస్సుల ఫిట్నెస్ పై తీవ్ర ఆరోపణలు
- ఫీజు ఒక్కో బస్సుకు రూ. వెయ్యి నుంచి మొదలు - ఫిట్నెస్ సెంటర్కు వెళితే వేలకు, వేలు
- మండలంలో ఇంకా పూర్తికాని పలు విద్యాసంస్థల బస్సుల ఫిట్నెస్ లు
- విద్యార్థుల ప్రాణాలతో ఆర్టిఏ అధికారుల చెలగాటం - ఫిట్ లో రవాణా శాఖ పాత్ర సున్న
- బడిబస్సు భద్రతపై ఆందోళనలో తల్లిదండ్రులు
- శుక్రవారం ఉదయం మేడ్చల్ పట్టణంలో ఉన్న హైటెక్ వ్యాలీ పాఠశాల బస్సు కు ప్రమాదం
- ప్రమాదం నుంచి తప్పించుకున్న సుమారు 30 నుంచి 40 మంది విద్యార్థిని విద్యార్థులు









"విద్యా సంస్థల బస్సుల్లో యాజమాన్యాలు విద్యార్థుల భద్రతను గాలికొదిలేస్తున్నాయి. ఫిట్నెస్ లేని బస్సులు నడుపుతూ ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నాయి. విద్యా సంస్థల బస్సుల్లో పిల్లల రక్షణకు సంబంధించి చర్యలు చేపట్టడం లేదని విమర్శలు జోరుగానే వినిపిస్తున్నాయి. ఫిటెనెస్ తనిఖీ సమయాల్లో నిబంధనలు పాటిస్తున్నప్పటికీ, ఆ తరువాత పట్టించుకోవడం లేదనే ఆరోపణలున్నాయి. జూన్ 12 నుంచి నూతన విద్యా సంవత్సరం ప్రారంభమైంది. ఆ లోపే విద్యాసంస్థల బస్సుల ఫిట్నెస్ ప్రక్రియ పూర్తి చేసుకోవలసి ఉంది"

**మేడ్చల్ ( ప్రశ్న న్యూస్)** విద్యా సంస్థల బస్సుల విషయంపై సదరు విద్యాసంస్థల యాజమాన్యాలు విద్యార్థుల భద్రతను గాలికొదిలేస్తున్నారు. ఫిటెనెస్ లేని బస్సులు నడుపుతూ విద్యార్థినీ విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నాయి ఆయా పాఠశాలల విద్యాసంస్థలు. నూతన విద్యా సంవత్సరం ప్రారంభం కాకముందే, ఆ లోపే విద్యాసంస్థల బస్సుల ఫిట్నెస్ ప్రక్రియ పూర్తి చేసుకోవలసి ఉంది. కానీ కొన్ని ప్రైవేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు ఆర్టీఏ అధికారులను స్పందించకుండా నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారని ఆరోపణలు భారీగా వినిపిస్తున్నాయి.

### ప్రథమ చికిత్స డబ్బాలో కానరాని పరికరాలు..

విద్యాసంస్థల బస్సుల్లో ఫస్ట్ ఎయిడ్ బాక్సులు ఏర్పాటు చేస్తున్నప్పటికీ అందులో ప్రథమ చికిత్సకు సంబంధించి ఎలాంటి పరికరాలు ఉండటం లేదని తెలుస్తోంది. ఫస్ట్ ఎయిడ్ బాక్సుల్లో తప్పనిసరిగా కాటన్, అయోడిన్, స్పిరిట్ బాటిల్, బ్యాండేజ్ ఉండాలనే నిబంధన ఉంది. బస్సుల్లో తదితర వస్తువులు ఉన్న ప్పటికీ అవికాలం చెల్లి ఉండటం గమనార్హం. చిన్నచిన్న ప్రమాదాలు జరిగినప్పుడు విద్యార్థులకు ప్రథమ చికిత్స అందించేందుకు ఫస్ట్ ఎయిడ్ బాక్సులు ఉపయోగపడతాయి. వీటితో పాటు విద్యార్థులు బ్యాగులు పెట్టుకునేందుకుప్రత్యేక ఏర్పాట్లు ఉండాలి. డ్రైవరుకు సంబంధించిన పూర్తి వివరాలు, ఫోటో పేరు, సెల్ నంబర్ విధిగా ప్రదర్శించాలనే నిబంధన ఉంది.

### గ్రిల్స్ తప్పనిసరి..

బస్సుల్లో ప్రయాణించే విద్యార్థుల భద్రత కోసం బస్సుకు మూడు వైపులా తప్పనిసరిగా ఇనుప గ్రిల్స్ ఏర్పాటు చేయాలనే నిబంధన ఉంది. ముఖ్యంగా పాఠశాలల బస్సుల్లో ప్రయాణించేది చిన్న పిల్లలు కావడంతో బస్సు కదిలేటప్పుడు కిటికీల నుంచి చేతులు బయటకు చాచకుండా గ్రిల్స్ ఏర్పాటు చేయాలి. గ్రిల్స్ లేని కారణంగా ప్రయాణ సమయంలో విద్యార్థులు చేతులు బయట పెట్టిన పక్షంలో ఇతర వాహనాల ద్వారా ప్రమాదం జరిగే అవకాశం ఎంతైనా ఉంది.

### 32 నిబంధనలు పాటించాలి..

మోటార్ వెహికల్ రూల్ 185(జీ) ప్రకారం పాఠశాలల యాజమాన్యాలు సుమారు 32 నిబంధనలను పాటించి తీరాల్సిందే. సంబంధిత వెబ్సైట్లో స్కూలు వివరాలు మొత్తం నమోదు చేయాలి. స్కూల్ అడ్రస్, సెల్ నంబర్, స్కూల్ బస్సు నెంబరు, డ్రైవర్ వివరాలు, డ్రైవింగ్ లైసెన్సు, బ్యాడ్జి, బీమా, ట్యాక్సుతో పాటు వాహన వివరాలు పూర్తిగా పొందుపర్చాలి. బస్సులో ఉండే అటెండర్ పేరు, వయస్సు, బస్సులో ప్రయాణించే పిల్లల సంఖ్య తదితర వివరాలను నమోదు చేయాలి. డ్రైవర్, అటెండర్ గా పనిచేవాళ్ల వయసు 18ఏళ్లకు తక్కువగా ఉండకూడదు. వాళ్ల ఫొటోలను అప్లోడ్ చేయాలి. నిబంధనల ప్రకారం అన్నీ పరిశీలించి ధ్రువపత్రాన్ని స్కూలు యాజమాన్యాలకు అందజేస్తారు. స్కూల్ బస్సు ఇలా ఫిట్గా బస్సు ఎక్కే మెట్లు (ఫుట్బోర్డు) భూమి నుంచి 325 మిల్లీ మీటర్లకు మించి ఉండకూడదు. ఫుట్ బోర్డు వద్ద పిల్లలు ఎక్కిదిగేందుకు ఇబ్బంది పడకుండా రెయిలింగ్, పవర్ స్టీరింగ్ ఉండి ఫ్రీప్లే చాలా తక్కువగా ఉండాలి. డ్యాష్ ప్యానల్ బోర్డులో ఎడమ, కుడి ఇండికేటర్ ఉండాలి. ఎయిర్ ప్రెజర్ గేజ్, ఫెయిల్స్ సేఫ్టీ ఇండికేటర్, బ్రేకుల్లో లోపాలు తెలిపే ఇండికేటర్, ఫ్యూయల్ మీటరు, స్పీడో మీడర్, డ్రైవర్ సీటు వద్ద ఎయిర్ హ్యాండ్ బ్రేక్, హ్యాండ్ లివర్ గైడ్ స్ప్రింగ్, గేర్ లివర్లో అంతర్గత స్ప్రింగ్, కాన్వెక్స్ క్రాస్యూ మిర్రర్లు, బస్సులో పిల్లల కదలికలు తెలుసుకునేందుకు డ్రైవరు వద్ద అద్దం, అగ్నిమాపక సిలిండర్ (పొడి), తలుపులకు సురక్షిత లాకింగ్ సిస్టం, సీట్ల కింద విద్యార్థులకు లాగేజీ బాక్సులు, పార్కింగ్, సిగ్నల్ లైట్లు పనిచేస్తూ ఉండాలి. అత్యవసర ద్వారం, ఆ ద్వారం వద్ద అద్దం సురక్షితమైనదిగా ఉండాలి. అత్యవసర సమయంలో పగులగొట్టేందుకు సుత్తి అందుబాటులో ఉండాలి. క్లచ్ ప్లేట్, పెడల్ ఫ్రీ ప్లే ఒక అంగుళాని కంటే తక్కువ ఉండకూడదు. సైడ్ విండోలకు మధ్యలో 31 అంగుళాలకు మించకుండా అడ్డంగా మూడు లోహపు కడ్డీలు ఏర్పాటు చేయాలి. ఫస్ట్ ఎయిడ్ బాక్సు ఉండడంతో పాటు ప్రాథమిక చికిత్స మందులు కచ్చితంగా ఉండాలి. ఫైర్ సిలిండర్, ఫస్ట్ ఎయిడ్ బాక్సులను తరచుగా అటెండెంట్ పరిశీలించాలి. టైర్లు అరిగిపోయినవి ఉండకూడదు. కాలుష్య నియంత్రణ ధ్రువపత్రం ఉండాలి.

### డ్రైవరుకు ఆరోగ్య పరీక్షలు..

బస్సు డ్రైవరు, అటెండెంట్ ఆరోగ్యంగా ఉండాలి. డ్రైవరు వయసు 18 నుంచి 60ఏళ్ల మధ్యలో ఉండాలి. డ్రైవరుకు ప్రతి మూడు నెలలకు బస్సు యాజమాన్యం సొంత ఖర్చులతో బీపీ, గుండె, మధుమేహం, కంటి పరీక్షలు చేయించాలి. అటెండర్ ఎట్టి పరిస్థితుల్లో బస్సు నడపకూడదు. బస్సులో పిల్లలు ఎక్కిదిగేప్పుడు అటెండర్ సహాయపడాలి. ఒకవేళ రోడ్డుకు అవతలవైపునకు విద్యార్థి వెళ్లాల్సి వస్తే అటెండర్ దగ్గరుండి రోడ్డు దాటించాలి. పిల్లల పట్ల డ్రైవరు, అటెండర్ దురుసుగా ప్రవర్తించరాదు. బస్సులో డ్రైవర్ లైసెన్సు, బస్సునంబరు, ఇంజన్ నంబరు, ఛాసిస్ నెంబర్ కలిగిన కాగితానికి ఫ్రేం కట్టించి డ్రైవరుకు కుడివైపున పెట్టాలి. 18 సీట్ల లోపే సామర్థం ఉన్న స్కూల్ వ్యాన్, అర్డినరీ బస్సు
నడిపే డ్రైవరుకు ఎల్ఎంవీ ట్రాన్సుపోర్టు లైసెన్సు, బ్యాడ్జి ఉండాలి. 20 సీట్లు దాటిన బస్సులను నడపడానికి హెవీ లైసెన్సు బ్యాడ్జి ఉండాలి. డ్రైవరు లైసెన్సు వివరాలు రవాణాశాఖ వెబ్సైటులో ఉండాలి. లేకపోతే రవాణా అధికారులకు, పోలీసులకు సమాచారం ఇవ్వాలి. ఈ విషయాలు తల్లిదండ్రులు పరిశీలిస్తూ ఉండాలి.

### హైటెక్ వ్యాలీ స్కూల్ బస్‌కు తప్పిన పెను ప్రమాదం..

మేడ్చల్ పట్టణంలో ఉన్న హైటెక్ ర్యాలీ స్కూల్ బస్సుకు శు క్రవారం ఉదయం పెను ప్రమాదం తప్పింది. హైటెక్ వ్యాలీ స్కూల్ బస్ మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలం దండుపల్లి, అంబర్పేట్ నుండి మేడ్చల్ పట్టణంలో ఉన్న హైటెక్ వాల్యూస్ స్కూల్ కి సుమారు 30 నుంచి 40 మంది విద్యార్థులతో వస్తుండగా డబిల్ పూర్ చౌరస్తా వద్ద
జాతీయ రహదారిపై కంటైనర్ ను వెనక నుండి స్కూల్ బస్సు ఢీ కొట్టింది. దీంతో స్కూల్ బస్సు వెనకాల ఉన్న రెండు కార్లు ఒక దానికి ఒకటి స్కూల్ బస్సు ని ఢీకొన్నాయి. ఘటన జరిగిన సమయంలో స్కూల్ బస్సులో దాదాపు 30 నుంచి 40 మంది విద్యార్థులు ఉన్నట్లు సమాచారం. ముందు ఉన్న లారీ సడెన్ బ్రేక్ వేయడం వల్లనే ఈ ప్రమాదం జరిగిందని స్థానికులు చెబుతున్నారు. వెంటనే స్కూల్ యాజమాన్యం మరో బస్సులో విద్యార్థులను స్కూల్ కి తరలించారు. స్కూల్ బస్సు ముందు అద్దాలు దెబ్బతినాయి .విద్యార్థులకు ఎవరికి
ఏమి కాకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు

## అప్పుల బాధతో రైతు ఆత్మహత్య

ఆలేరు, : యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం బోగారం గ్రామానికి చెందిన బి.రాజుయాదవ్ (35) తనకున్న ఎకరం పొలంలో వరి సాగు చేస్తున్నాడు. గత రెండు సీజన్ల నుండి పంట ఎండిపోవడంతో రూ.2 లక్షలు అప్పు తెచ్చి బోరు వేసుకున్నాడు. అప్పు తెచ్చి వేసిన బోరు కూడా వృథా అవ్వడంతో, అప్పు తీర్చలేనని మనస్తాపానికి గురై పురుగుల మందు తాగి ప్రాణాలు తీసుకున్నాడు.

## వాలీ బాల్ టోర్నమెంట్ ప్రారంభం

కామారెడ్డి, : కామారెడ్డి జిల్లా బీబీపేట మండలం తుజాల్ పూర్ గ్రామంలోని జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో వాలీ బాల్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉమ్మడి నిజామాబాద్ జిల్లా వాలీబాల్ టోర్నమెంటును శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆటల్లో గెలుపు ఓటములు సహజమన్నారు. ఈ వాలీబాల్ టోర్నమెంట్ రెండు రోజులపాటు నిర్వహించడం జరుగుతుందన్నారు. విజేతలకు ఆదివారం బహుమతులను ప్రధానం చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. మొదటి బహుమతికి 10 వేల రూపాయలు, 2వ బహుమతికి 6 వేలు ఇవ్వడం జరుగుతుందన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల పరిశీలన

జుక్కల్, : కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండలం కందర్ పల్లి గ్రామ పరిధిలో మున్సిపాలిటీ కమిషనర్ ఖాయూమ్ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను శనివారం పరిశీలించారు. ఆయనతో పాటు మాజీ సొసైటీ వైస్ చైర్మన్ శేట్కర్ సంజీవ్ పటేల్, గ్రామ దేవాలయ ఉపాధ్యక్షులు కూర్మ నాగ్ నాథ్, భీమ్రావు పటేల్, నషీర్ మియా, మాజీ ఉపసర్పంచ్ పండరి, ఫరీద్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ట్రాక్టర్ కేజ్వీల్ కిందపడి రైతు మృతి

బాన్సువాడ,: నిజామాబాద్ జిల్లా డొంకేశ్వర్ మండలం తొండాకూర్లో సాయంత్రం విషాద ఘటన జరిగింది. పొలం పనులు చేస్తుండగా నరేశ్ (35) నడుపుతున్న ట్రాక్టర్ అదుపుతప్పి ఎలక్ట్రిక్ పోల్ ను ఢీకొట్టింది. ఈ సమయంలో తప్పించుకునే క్రమంలో కేజ్వీల్ కింద పడి నరేశ్ అక్కడికక్కడే మృతిచెందాడు.

## సున్నం చెరువులో కూల్చివేతలు.. హైడ్రాకు కోర్టు ఆదేశాలు

జూబ్లీహిల్స్, : మాదాపూర్‌లోని సున్నం చెరువు వద్ద అక్రమ నిర్మాణాల కూల్చివేతలపై హైకోర్టు సీరియస్ అయింది. అక్రమ నిర్మాణాలు కూల్చడానికి కూడా ఒక పద్ధతి ఉంటుందని, ఎన్నిసార్లు చెప్పినా తీరు మారదా? అంటూ హైడ్రాపై ఆగ్రహం వ్యక్తం చేసింది. బాధితులు హైకోర్టును ఆశ్రయించడంతో విచారణ చేపట్టింది.
సున్నం చెరువు పునరుద్ధరణకు అనుమతి కోరుతూ హైకోర్టుకు దరఖాస్తు చేయాలని, అప్పటివరకు ఎలాంటి కూల్చివేతలు చేపట్టొద్దని ఆదేశాలు జారీ చేసింది.

## డాక్టర్ బాబు జగ్జీవన్ రావు ఆశయ సాధనకు అందరూ కృషి చేయాలి

ఉప్పల్, : దేశ సామాజిక న్యాయం సాధనకు గొప్ప కృషి చేసిన డాక్టర్ బాబు జగ్జీవన్ రావు ఆశయ సాధనకు అందరూ కృషి చేయాలి అని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. శనివారం హబ్సి గూడ చౌరస్తాలో అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన బాబు జగ్జీవన్ రావు విగ్రహా ఆవిష్కరణలో పద్మశ్రీ అవార్డు గ్రహీత ఎమ్మార్పీస్ అధినేత మంద కృష్ణ మాదిగతో కలిసి పాల్గొనడం జరిగింది. అట్టడుగు వర్గాల అభ్యున్నతి, అణగారిన ప్రజల సమాన హక్కుల కోసం బాబు జగ్జీవన్ రామ్ చేసిన పోరాటం మర్చిపోలేనిది అని ఎమ్మెల్యే అన్నారు.

## చార్మినార్ భాగ్యలక్ష్మి దేవాలయంలో బీజేపీ అధ్యక్షుడు

చార్మినార్ : తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించడానికి ముందు, ఎన్. రామచందర్ రావు శనివారం హైదరాబాద్ చార్మినార్ భాగ్యలక్ష్మి దేవాలయాన్ని సందర్శించారు. ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించి నూతన పదవిలో విజయవంతంగా కొనసాగాలని దేవిని ప్రార్థించారు. ఆయనతో పాటు పలువురు బీజేపీ నేతలు, కార్యకర్తలు దేవాలయాన్ని సందర్శించారు. ఈ పూజను ఆయన బాధ్యతల ప్రారంభానికి శుభసూచకంగా చూస్తున్నారు.

## ఆదిత్య ఫార్మసీ ఎండి నరసింహ మూర్తి రాజు ఆత్మహత్య

**విజయవాడ** ఆదిత్య ఫార్మసీ ఎండి నరసింహ మూర్తి రాజు ఆత్మహత్య చేసుకున్నారు. అయోధ్య నగర్ క్షత్రియ భవన్లో ఆత్మహత్య చేసుకునక్నారు. గత ఏడాది స్నేహితుడిని హత్య చేసిన కేసులో నిందితుడుగా నరసింహ మూర్తి రాజు. వున్నారు. హత్య కేసులో బెయిల్ బయటకు వచ్చిన అనూహ్యంగా ఆత్మహత్య చేసుకున్నారు. పోలీసులు మృతదేహాన్ని ఆసుపత్రికి తరలించారు. ఆత్మహత్యకు గల కారణాలపై ఆరా తీస్తున్ఆరు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. కర్ణాటక,ఆంధ్ర,తెలంగాణ మూడు రాష్ట్రాల్లో ఆదిత్య పార్మసినీ న నరసింహమూర్తి రాజు విస్తారించారు. ఆత్మహత్య చేసుకున్న గదిలో లేఖను స్వాధీనం చేసుకున్నారు,

### వారం రోజుల్లో ఇందిరమ్మల ఇళ్ల లబ్దిదారులకు డబ్బులు వేయాలి

హుజూరాబాద్ హుజూరాబాద్ నియోజక వర్గం లో ఇందిరమ్మ ఇళ్ల లబ్ది దారులకు వారం పది రోజుల్లో అకౌంట్లలో డబ్బులు వేయకపోతే లబ్ది దారుల కుటుంబాలతో కలిసి ఆందోళన చేస్తానని హుజూరాబాద్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి అన్నారు.కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ నియోజక వర్గం లో నలభై వేల మంది ఇందిరమ్మ ఇళ్లకు అర్హులైతే వాటిలో కేవలం పదిహేను వందల మందికి ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలు ఇచ్చారని, అందులో కొంత మంది లబ్ధిదారులకు గత ఇరవై సంవత్సరాల క్రితం సిమెంట్ బస్తాలు మూడు వేల రూపాయలు ప్రభుత్వం నుండి తీసుకున్నా రని వారి మంజూరు పత్రాలు రద్దయ్యయని అధికారులు అంటున్నారని ఇందిరమ్మ ఇళ్లు వచ్చిందని పాత ఇల్లు తొలగించి అప్పులు చేసి ఇళ్లు కట్టుకునే సమయం లో అధికారులు ఈ విధం గా అనడం అన్యాయమని కౌశిక్ రెడ్డి అన్నారు.ఇందిరమ్మ ఇళ్లు మంజూరు పత్రాలు ఇచ్చిన వారికి డబ్బులు ఇవ్వకపోతే ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు. అదే విధం గా దళిత బంధు ఇచ్చిన వారికి ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వడం లేదని ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తుందని కౌశిక్ రెడ్డి అన్నారు.

### జగన్ రావడం ఖాయం..రైతులను కలవడం ఖాయం

**చిత్తూరు** చిత్తూరు జిల్లాలో మామిడి రైతులు అవస్థలు పడుతున్నారు. రైతుల కోసం బంగారుపాల్యం గ్రామానికి వై ఎస్ జగన్ వస్తున్నారు. .అప్పుడే కూటమి నాయకులు రైతులను వేదింపులకు గురిచేస్తున్నారని ఉమ్మడి చిత్తూరు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ అధ్యక్షుడు, మాజీ టిటిడి చైర్మన్ కరుణాకర్ రెడ్డి ఆరోపించారు. జగన్ చూస్తే కూటమి నాయకుల భయం, అందుకే రైతులను రాకుండా అడ్డుకొంటున్నారు. మరోపక్క వైఎస్ఆర్ కాంగ్రెస్ నాయకులను భయపెడుతున్నారు. జనసేన, టిడిపి వారు జగన్ పర్యటన రద్దు అయిందని అంటున్నారు. .జగన్ రావడం ఖాయం, రైతులను కలవడం ఖాయం. కర్ణాటక లో మామిడి మంచి ధర కల్పించలేదని కుమార్ అనే రైతు నష్టాలకు బరించలేక, చెట్లు నరికేసాడు. దానికి పారెస్ట్ అధికారులు ఆ రైతును నానా ఇబ్బందులు చేసారు. 16 చెట్లకు గాను, 12,400 రూపాయల ఫైన్ వేసారు. ఒకరోజు రైతును నిర్బంధం చేసారు. ఓ మామిడి రైతు కూటమి ప్రభుత్వం ఇచ్చే గౌరవం ఇది. .అటవీశాఖ పవన్ కళ్యాణ్ అధీనంలో ఉంది. ఓ మామిడి రైతును ఎర్రచందనం స్మగ్లర్ గా చూపించారని అన్నారు.మామిడి రైతులతో ప్రభుత్వం చెలగాటం ఆడుతుంది. వైఎస్ఆర్ కాంగ్రెస్ నాయకులు నిజాలను చేస్తే తట్టుకోలేకపోతున్నారు.. ఈ ప్రభుత్వం మెడలు వంచడానికి జగన్ వస్తున్నారు. రైతులకు ఇచ్చే రిసిప్టలో వారికి ఎంత ధర ఇస్తారో కూడా చూపడం లేదు. జగన్ పర్యటన పై నిర్బందాలను విధించాలని ప్రభుత్వం ప్రయత్నం చేస్తుంది. ప్రజాసముద్రాన్ని కూడా అడ్డుకోలేరు. జగన రాష్ట్రంలోనే అత్యధిక, అత్యంత ప్రజాదరణ ఉన్న వ్యక్తి. జగన్ కు రక్షణ కల్పించాల్సిన భద్యత మీదే. వైఎస్ఆర్ కాంగ్రెస్ నాయకులు పై కేసులు పెట్టే పద్దతి మారాలని అన్నారు.

## ఓ మహిళను చిత్ర హింసలు పెట్టిన దొంగ బాబా

**నారాయణపేట** మద్దూర్ మున్సిపాలిటీ కేంద్రంలో ఓ మసీద్ దగ్గర దారుణం చోటుచేసుకుంది. నేనే దేవున్ని అని అమాయక ప్రజలను బాబాలు మోసం చేస్తూ, వారిని చిత్ర హింసలు పెడుతున్నారు. మంత్రాల, పేరుతో అమాయక ప్రజల దగ్గర వేలకు వేలు డబ్బులు వసూలు చేస్తూ, తమ జేబులను నింపుకుంటున్నారు. పట్టణ కేంద్రంలో ఉన్న ఓ మసీద్ దగ్గర విచిత్ర సంఘటన చోటుచేసుకుంది. ఓ బాబా ఊగుతూ నేనే దేవుడిని అని ఓ మహిళను దారుణంగా లోడ్డుతో కొడుతు చిత్ర హింసలు పెట్టాడు. దేవుని పేరుతో అమాయక ప్రజలను మోసం చేస్తున్న, ఇలాంటి దొంగ బాబాలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, ప్రజలు, హిందూ సంఘాలు అతడిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

## బోనాల ఉత్సవాలను ఘనంగా జరుపుకుందాం

### మాజీమంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్

**సికింద్రాబాద్** సికింద్రాబాద్ లోని. మహంకాళి ఆలయంలో 268 దేవాలయాలకు బోనాల ఉత్సవాలు చెక్కులను పంపిణీ చేసారు. ఎమ్మెల్యే తలసాని, డిప్యూటీ మేయర్ శ్రీలత, సనత్ నగర్ నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జ్ కోట నీలిమ,అధికారులు చెక్కులను అందజేసారు. తలసాని మాట్లాడుతూ మన బోనాలకు ప్రపంచవ్యాప్త గుర్తింపు వచ్చింది. సంస్కృతి, సాంప్రదాయాలను పెంపొందించే విధంగా బోనాలు. ప్రయివేట్ దేవాలయాలకు కేసీఆర్ ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాతే బోనాలకు రాష్ట్ర పండుగగా గుర్తింపు వచ్చిందని అన్నారు.

## బంజారా మహావీరుడు లక్కీషా చరిత్ర పై పరిశోధన చేయాల్సిన అవసరం వుంది

**హైదరాబాద్** లక్కీషా బంజారా చరిత్ర పై పరిశోధన చేయాల్సిన అవసరం ఉందని మాజీ ఎంపీ రవీంద్ర నాయక్ అన్నారు. గిరిజన శక్తి, భారత్ గోర్ బంజారా సేవా సమితి ఆధ్వర్యంలో బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో బంజారా మహావీరుడు చక్రవర్తి లక్కీషా బంజారా 445వ జయంతి కార్యక్రమాన్ని గిరిజన శక్తి రాష్ట్ర అధ్యక్షులు డా. వెంకటేష్ చౌహన్, గిరిజన జేఏసీ చైర్మన్ రాజేష్ నాయక్ సభ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మాజీ ఎంపీ రవీంద్ర నాయక్ మాట్లాడుతూ లక్కీ షాప్ బంజారా గొప్పతనం దేశవ్యాప్తంగా తెలియాల్సిన అవసరం ఉందన్నారు. ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.భారత్ గోర్ బంజారా సేవా సమితి జాతీయ అధ్యక్షులు జగన్ నాయక్ మాట్లాడుతూ తెలంగాణలో ఒక స్టడీ సర్కిల్ ఏర్పాటు చేసి ఆయన చరిత్ర పైన ఒక మ్యూజియం ఏర్పాటు చేయాలన్నారు.

## అంతరాష్ట్ర గంజాయి ముఠా గుట్టు రట్టు చేసిన రైల్వే పోలీసులు



**సికింద్రాబాద్** సికింద్రాబద్ రైల్వే పోలీసులు అంతరాష్ట్ర గంజాయి ముఠా గుట్టు రట్టు చేసారు. ముగ్గురు మహిళలతో పాటు ఒక వ్యక్తిని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు. వారి నుండి ? 22.93లక్షల విలువైన 46కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. నలుగురు నిందితులు మహారాష్ట్రకు చెందిన వారిగా గుర్తించారు. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్లో ముఠా పట్టుబడింది. ఒరిస్సా నుండి మహారాష్ట్రకు తరలిస్తున్నట్లు జీఆర్పీ డీస్పీ జావేద్ వెల్లడించారు. జీఆర్పీ పోలీసుల ఆధ్వర్యంలో జరిగిన ఆకస్మిక తనిఖీల్లో ఆర్పీ ఎఫ్, ఈగల్ టీం పోలీసులు పాల్గొన్నట్లు వెల్లడించారు

## రెడ్డి సంఘాన్ని ప్రగతి పథంలో తీసుకెళ్లేందుకు కృషి చేస్తా

- దేశాయిపల్లి గ్రామ రెడ్డి సంఘం నూతన అధ్యక్షులు : ఎమిరెడ్డి మల్లారెడ్డి
- రెడ్డి సంఘం గ్రామ అధ్యక్షులుగా మల్లారెడ్డి ఏకగ్రీవం




**బోయినిపల్లి, (ప్రశ్న న్యూస్)** రాజన్న సిరిసిల్ల జిల్లా, బోయినిపల్లి మండలం, దేశాయిపల్లి గ్రామంలో రెడ్డి సంఘం నిర్వహించిన సమావేశం ఉత్సాహభరితంగా జరిగింది. ఈ సమావేశంలో అదే గ్రామానికి చెందిన విశ్వసనీయ నాయకుడు ఎమిరెడ్డి మల్లారెడ్డి ని గ్రామ రెడ్డి సంఘం అధ్యక్షులుగా సభ్యులంతా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు మల్లారెడ్డి మాట్లాడుతూ"అధ్యక్ష పదవికి నన్ను ఏకగ్రీవం చేసిన ప్రతి ఒక్కరికి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలుపుతున్నాను. సంఘాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు, అందరికీ అందుబాటులో ఉండే నాయకత్వాన్ని అందించేందుకు నిరంతరం కృషి చేస్తాను. యువతను చైతన్యవంతం చేస్తూ, పెద్దల సలహాలు తీసుకుంటూ ముందుకు సాగుతాను," అని తెలిపారు.ఈ సందర్భంగా రెడ్డి సంఘం సభ్యులు, గ్రామ పెద్దలు, యువత పెద్ద ఎత్తున పాల్గొని మల్లారెడ్డిని అభినందించారు. వారికి శాలువా కప్పి,పుష్పగుచ్ఛం అందించి ఘనంగా సత్కరించారు. మల్లారెడ్డి నేతృత్వంలో రెడ్డి సంఘం మరింత బలపడుతుందని సభ్యులు ఆశాభావం వ్యక్తం చేశారు.

## నారాయణ పాఠశాలలో ఉత్సాహభరితంగా వనమహోత్సవ వేడుకలు




**గంగాధర, (ప్రశ్న న్యూస్)** పరిసరాల పరిరక్షణే లక్ష్యంగా నారాయణ ఈ-టెక్నో, ఒలంపియాడ్ పాఠశాల, కరీంనగర్ బ్రాంచ్‌లో వనమహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రకృతిని ప్రేమించే ఆవేశంతో విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పెద్ద ఎత్తున పాల్గొని పాఠశాల ప్రాంగణంలో మొక్కలు నాటారు.ఈ సందర్భంగా పర్యావరణంపై అవగాహన పెంచేలా ఉపాధ్యాయులు ప్రసంగాలు చేశారు. గాలి నాణ్యత మెరుగవడం, భూ స్థిరత్వం, జీవ వైవిధ్యం పెంపొందించడంలో వృక్షాల పాత్రను విద్యార్థులకు వివరించారు.విద్యార్థులు పెద్ద ఉత్సాహంతో మొక్కలు నాటి, వాటిని ప్రేమతో పెంచుకోవాలని ప్రమాణం చేశారు.పాఠశాల ప్రిన్సిపాల్ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ "ప్రకృతిని రక్షించడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములవ్వాలి. చిన్న మొక్కే రేపటి పెద్ద వృక్షం. అది నీడను, శ్వాసనిచ్చే ప్రాణవాయువును, ప్రకృతి సమతుల్యతను అందిస్తుంది. ప్రతి విద్యార్థి కనీసం ఒక మొక్క నాటి, దానిని కాపాడాలి," అని అన్నారు.ఈ కార్యక్రమంలో జీఎం గోపాల్ రెడ్డి, డీజీఎం వెంకట రమణారెడ్డి, ఏజీఎం అన్నం చైతన్య రావు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొని వేడుకను విజయవంతం చేశారు.

## టీవీ 9 రిపోర్టర్ ప్రసాద్ హఠాన్మరణం బాధాకరం

- వారి కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుంది
- రాష్ట్ర ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే : ఆది శ్రీనివాస్



**వేములవాడ,(ప్రశ్న న్యూస్)**రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రానికి చెందిన టీవీ9 రిపోర్టర్ ప్రసాద్ ఆకస్మికంగా గుండెపోటుతో మరణించడాన్ని రాష్ట్ర ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన సంతాపం వ్యక్తం చేస్తూ మాట్లాడుతూ చిన్న వయస్సులోనే ప్రసాద్ మృతి చెందడం అత్యంత బాధాకరమన్నారు.జర్నలిజం రంగంలో ఆయన చూపిన నిబద్ధత ప్రశంసనీయం అని, ప్రజా సమస్యలను వెలికి తీసి అధికారుల దృష్టికి తీసుకెళ్లడంలో ఆయన పాత్ర మర్చిపోలేనిదన్నారు. జిల్లాలో మీడియా వర్గాల్లో విశ్వసనీయతను, మంచి గుర్తింపును సంపాదించారని కొనియాడారు.ప్రసాద్ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు ఈ విషాద సమయంలో భగవంతుడు ధైర్యాన్ని ప్రసాదించాలని ఆకాంక్షించారు.ప్రభుత్వం వారి కుటుంబానికి అండగా నిలవడానికి సిద్ధంగా ఉన్నామన్నారు.

## సామాజిక సేవా పథంలో నిలిచిన వారాల నర్సింగం జన్మదిన వేడుకలు

-"నేనున్నాను"అనే భరోసే ఆయనను ప్రజల హృదయాల్లో నిలిపింది
- కాంగ్రెస్ పార్టీ నాయకులు : ఐల శివరాం
- అంగరంగ వైభవంగా వారాల నర్సింగం జన్మదిన వేడుకలు



**బోయినిపల్లి, (ప్రశ్న న్యూస్)** రాజన్న సిరిసిల్ల జిల్లా,బోయినిపల్లి మండలంలోని మల్లాపూర్ గ్రామానికి చెందిన సామాజిక స్పృహ కలిగిన, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వారాల నర్సింగం జన్మదిన వేడుకలు శనివారం ఉత్సాహంగా జరగాయి. నర్సింగం అభిమానులు, శ్రేయోభిలాషులు పెద్ద సంఖ్యలో హాజరై కేక్ కట్ చేయించి, మిఠాయిలు పంచుకొని ఈ వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, నర్సింగం శ్రేయోభిలాషి ఐల శివరాం మాట్లాడుతూ "ఎవరికి ఏ ఆపద వచ్చినా 'నేనున్నాను' అనే మాటతో భరోసా కల్పిస్తూ, నిజమైన ఆపద్బాంధవుడిగా నిలుస్తున్న వారు నర్సింగం సామాజిక స్పృహతో, సౌమ్య స్వభావంతో ప్రజల మనసుల్లో చెరగని ముద్ర వేశారు. ఇటువంటి నాయకుడితో మేము కలిసి పనిచేయడం గర్వంగా భావిస్తున్నాం" అని,"నేనున్నాను"అనే భరోసానే ఆయనను ప్రజల హృదయాల్లో నిలిపిందన్నారు. అనంతరం పలువురు నాయకులు, శ్రేయోభిలాషులు, మిత్రులు నర్సింగంకు పుష్పగుచ్ఛాలు అందించి, జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు."మీ సేవా ప్రస్థానం ఇలాగే కొనసాగాలని, భగవంతుడు సంపూర్ణ ఆయురారోగ్యాలు ప్రసాదించాలని కోరుకుంటున్నాం" అని తెలిపారు.

## తొలి ఏకాదశి ఉపవాస దీక్షతో
# ఆనందం, శాంతి, శ్రేయస్సు, వైకుంఠప్రాప్తి సిద్ధిస్తుంది



హిందూ సంప్రదాయంలో అత్యంత ప్రాముఖ్యత ఉన్న అన్ని పండగలు తొలి ఏకాదశి తో ప్రారంభమవుతాయి. తెలుగు సంవత్సరంలో అన్ని పండగలను వెంటపెట్టుకోచ్చే తొలి ఏకాదశి విశిష్టతను తెలుసుకుందాం

### తొలి ఏకాదశి

ఆషాడ శుద్ధ ఏకాదశిని తొలి ఏకాదశి అంటారు.సంవత్సరం మొత్తంలో వచ్చే 24 ఏకాదశులు (ప్రతి నెలలో కృష్ణ పక్షంలో ఒకటి, శుక్ల పక్షంలో మరోకటి మొత్తం రెండు వస్తాయి) ఒక ప్రత్యేకత సంతరించుకుంటాయి. ఏకాదశి అంటే పదకొండు అని అర్థం. మనకు ఉన్నటువంటి ఐదు జ్ఞానేంద్రియాలు, ఐదు కర్మేంద్రియాలు వీటిని నియంత్రించే అంతరేంద్రియం అయిన మనస్సును కలిపితే పదకొండు. ఈ పదకొండు ఏకోన్ముకంగా పనిచేసే సమయమే ఏకాదశి.

### తొలి ఏకాదశి - విశిష్టత

ఆషాఢ మాస ఏకాదశిని తొలి ఏకాదశిగా (ఆషాఢ శుద్ధ ఏకాదశి) జరుపుకుంటారు. దీనినే శయన ఏకాదశి, ప్రథమ ఏకాదశి, హరివాసరం అని కూడా అంటారు. ఈ రోజు నుంచి శ్రీ మహావిష్ణువు క్షీరాబ్ధి యందు శేషపాన్పుపై శయనిస్తాడు. కనుక దీనిని శయన ఏకాదశి అంటారు. నిజానికి ఒక రకంగా పరిశీలిస్తే ఇది ప్రకృతిలో జరిగే మార్పులకు (పంచ భూతాలు, సూర్య, చంద్రులు, గ్రహాల పరస్పర సంబంధాన్నీ, వాటి గమనాన్ని బట్టి) సంకేతంగా చెప్పుకోవచ్చు. ఉత్తర దిశగా ఉన్న సూర్యుడు ఈరోజు నుండి దక్షిణ దిశకు వాలుతున్నట్టు కనిపిస్తాడు (సూర్యుడు దక్షణం వైపుకు మరలినట్లు, ఈ రోజు నుంచి దక్షణాయన ప్రారంభాన్ని సూచిస్తుంది) అంతేగాక చాతుర్మాస్య వ్రతం కూడా ప్రారంభమవుతుంది. ఇదే రోజున గోపద్మ వ్రతమును ఆచరిస్తారు. ఈ వ్రతాన్ని ఈ రోజు మొదలుకొని, కార్తీక మాస శుక్ల పక్ష ద్వాదశి వరకు అంటే క్షీరాబ్ధి ద్వాదశి వరకు ఆచరించవలెనని పురాణాలు చెబుతున్నాయి.

### తొలి ఏకాదశి జరుపుకొను విధానం, నియమాలు

మహిమాన్వితమైన ఈ ఏకాదశి పర్వదినాన వ్రతాన్ని ఆచరిస్తే సూర్య చంద్ర గ్రహణములలో భూమిని దానామిచ్చినంత, అశ్వమేధ యాగం చేసినంత, అరవై వేల సంవత్సరాలు తపస్సు చేసినంత పుణ్యం లభిస్తుందని ఏకాదశి వ్రత మహత్యాన్ని గురించి మన పురాణాలు చెబుతున్నాయి. మహాసాధ్వి సతీ సక్కుభాయి ఈ వ్రతాన్నే ఆచరించి మోక్ష సిద్ధి పొందటం జరిగింది.

### వ్రతం ఆచరించడంలో ప్రధాన నియమాలు,

### ఉపవాస ఫలితాలు

ఈ వ్రతాన్ని ఆచరించదలచిన వారు దశమి నాడు రాత్రి నిహారులై ఉండి ఏకాదశి నాడు సూర్యోదయానికి ముందుగా కాలకృత్యాలు తీర్చుకుని శ్రీమహవిష్ణువును పూజించి ఆ రోజు మొత్తం ఉపవాసం ఉండాలి. అసత్యమాడరాదు. స్త్రీ సాంగత్యం, కాని పనులు, దుష్ట ఆలోచనలు కూడా చేయకూడదు. ఈ రోజు రాత్రంతా జాగరణ చేయాలి. మర్నాడు ద్వాదశి నాడు ఉదయాన్నే కాలకృత్యాదుల అనంతరం శ్రీహరిని పూజించి నైవేద్య తాంబూలాలు సమర్పించి భోజనం చేయాలి.

### అన్నదానం చేయడం ఎంతో ఉత్తమం

ఏకాదశి వ్రతాన్ని ఆచరించే వారు ఆషాఢమాస తొలి ఏకాదశి రోజున సూర్యోదయానికి ముందే నిద్ర లేచి, శుచిగా స్నానమాచరించి, శ్రీమహవిష్ణువును నిష్ఠ నియమాలతో పూజించాలి. పూజ గదిని శుభ్రం చేసుకుని విష్ణుమూర్తి ప్రతిమకు లేదా పటానికి పసుపు, కుంకుమ పెట్టి పుష్పాలతో అలంకరించుకోవాలి. తర్వాత చక్కర పొంగలిని నైవేద్యంగా పెట్టి కర్పూర హారతివ్వాలి.

ఏకాదశి వ్రతమాచరించే వారు కాల్చి వండిన, మాంసాహారం, పుచ్చకాయ, గుమ్మడికాయ, చింతపండు, ఉసిరి, ఉలవలు, మినుములు తీసుకోరాదు. అదేవిధంగా మంచంపై శయనించరాదని పురాణాలు చెబుతున్నాయి. అష్టకష్టాలతో తల మునుకలవుతున్న మానవజాతిని ఉద్ధరించటానికి సాక్షాత్తు శ్రీహరే ఈ ఏకాదశిని ఏర్పాటు చేసాడనీ, ఈ వ్రతాన్ని నియమ నిష్టలతో ఆచరించిన వారు సమస్త వ్యధల నుండి విముక్తి పొందగలరని, మరణానంతరం వైకుంఠ ప్రాప్తి లభిస్తుందనీ పద్మ పురాణంలో పేర్కొన్నారు

ఈ రోజు నుండి కార్తీక శుద్ధ ఏకాదశి వరకు చాతుర్మాస్య వ్రతం ఆచరిస్తారు. శాకాహారులై ఉపవాస వ్రతం ఆచరించాలన్నది ఈ చాతుర్మాస్య వ్రత నియమం. ఏకాదశి నాడు ఉపవాసం ఉండి మర్నాడు ఏకాదశి కథను పారాయణం చేసి ప్రసాదం స్వీకరించి వ్రతం ముగిస్తారు.

### తొలి ఏకాదశి రైతుల పండగ

ఇది ముఖ్యంగా రైతుల పండుగ. ఏరువాక లాగే తొలి ఏకాదశిని వేడుక చేసుకుంటారు. అతివృష్టి, అనావృష్టి లాంటి ప్రకృతి వైపరీత్యాలు చోటు చేసుకోకూడదని, పైరుకు ఏ రకమైన తెగుళు ్ళ సోకకూడదని, ఇతరత్రా ఏ సమస్యలు ఎదురవకూడదని శ్రీహరిని భక్తి శ్రద్ధలతో పూజిస్తారు. తొలి ఏకాదశి పండుగ నాడు మొక్కజొన్న పేలాలను మెత్తటి పొడిగా దంచి, అందులో నూరిన బెల్లం కలిపి దేవుడికి నైవేద్యంగా సమర్పించి, ప్రసాదంగా తీసుకుంటారు. తొలి ఏకాదశి నాడు ఈ పేలం పిండిని తప్పకుండా తినాలని విశ్వసిస్తారు. తొలి ఏకాదశి రోజున శేషసాయి అయిన శ్రీహరిని పూజిస్తే అష్టైశ్వర్యాలు చేకూరుతాయని పండితులు తెలుపుచున్నారు. ఈ మాసంలోనే బోనాలు, పశుపూజ, శకట ఆరాధనలు చేస్తారు.

### పండగ ప్రాశస్త్యం

ముఖ్యంగా ఆషాఢమాసం వచ్చే తొలి ఏకాదశి రోజున ఉపావాస దీక్షలో శేషశాయి అయిన లక్ష్మీనారాయణ మూర్తిని స్తుతిస్తే కోటి పుణ్యాల ఫలం లభిస్తుందని విశ్వాసం. ఆషాఢ మాసం శుక్లపక్ష ఏకాదశి నాడు విష్ణుమూర్తి పాలకడలిపై యోగ నిద్రలోకి వెళ్ళే సందర్భాన్ని తొలి ఏకాదశిగా పరిగణిస్తారు. స్వామి నిద్రించే రోజు కాబట్టి దీనిని శయన ఏకాదశి అని కూడా అంటారు. సతీ సక్కుబాయి ఈ శయన ఏకాదశి నాడే మోక్ష ప్రాప్తి పొందింది. తొలి ఏకాదశి నాడు రోజంతా ఉపవాసం ఉండి రాత్రికి జాగారం చేసి మర్నాడు ద్వాదశి నాటి ఉదయం విష్ణుమూర్తిని పూజించి తీర్థ ప్రసాదాలను స్వీకరించి ఆ తర్వాత భోజనం చేస్తే జన్మజన్మల పాపాలు ప్రక్షాళనమవుతాయని నమ్మకం. ఆ రోజు యోగ నిద్రకు ఉపక్రమించే విష్ణువు మళ్ళీ నాలుగు నెలల తర్వాత కార్తీక శుద్ధ ఏకాదశి నాడు మేల్కొంటాడని పురాణాల వల్ల తెలుస్తుంది. దానిని ఉత్థాన ఏకాదశి అంటారు. ఆ తర్వాత రోజు వచ్చే ద్వాదశినే క్షీరాబ్ధి ద్వాదశి అంటారు. ఈ నాలుగు నెలల కాలాన్ని పవిత్రంగా పరిగణించి అందరు చాతుర్మాస్య దీక్ష చేస్తారు.



తొలి ఏకాదశి శుభాకాంక్షలతో
సంతోజు రవికుమార్
బడంగ్ పేట్, రంగారెడ్డి

## నామినేట్ పోస్ట్ భర్తీలో చిగురిస్తున్న
# కాంగ్రెస్ పార్టీ సీనియర్ల ఆశలు..

- ఎవరికి వారే లెక్కలు ఎసుకుంటున్న వైనం...
- అధిష్టానం మదిలో నిలిచేందుకు నాన తంటాలు...
- ముందు నుండి పార్టీ కొరకు కష్టపడ్డ నామినేటెడ్ పోస్టు లు వస్తాయని ఆశలు..
- ఈసారైనా అజీమ్ ఖాన్ కు నామినేటెడ్ పోస్టు వరించేనా..?

**మంథని( ప్రశ్న న్యూస్)** రాష్ట్ర వ్యాప్తంగా త్వరలో భర్తీ కానున్న నామినేట్ పోస్ట్ లో మంథని కాంగ్రెస్ సీనియర్లల్లో ఆశలు రోజు రోజుకు చిగురిస్తున్నాయి. గత పది సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేదు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దాదాపు రెండు సంవత్సరాలు కావస్తున్న కొన్ని చోట్ల నామినేటెడ్ పోస్టులు భర్తీ చేయలేదు. స్థానిక సంస్థల ఎన్నికలు దగ్గర పడుతున్న వేళ... ముందుగా రాష్ట్రములో ఖాళీగా ఉన్న నామినేటెడ్ పోస్టు లను భర్తీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఆలోచనలో ఉన్నట్లు సంచారం. ఈ నెల 4 న హైదరాబాద్ విచ్చేసిన జాతీయ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గే ముఖ్య నేతలతో సమావేశన్ని కూడా నిర్వహించారు.ఈ సమావేశంలో రాష్ట్రములో ఖాళీగా ఉన్న నామినేటెడ్ పోస్టులను భర్తీ చేయాలని నేతలకు సూచించినట్లు తెలుస్తోంది.దీంతో మంథని నియోజకవర్గంలో ఆశావహులు ఎవరికి వారే లెక్కలు వేసుకుంటున్నారు.అధిష్టానం మదిలో నిలిచేందుకు నాన తంటాలు పడుతున్నారు.ముందు నుండి పార్టీ కొరకు కష్టపడ్డ వారికి నామినేటెడ్ పోస్టు లు వస్తాయో..? రాదో..? అని అంతర్మధన పడుతున్నారు. కొందరు అయితే.... తమ నేత దగ్గర నటిస్తూ.... జీవిస్తున్నారు. ఒకరి పై ఒకరు నెగిటివ్ చెప్పుకుంటూ... ఆరోపణలు విమర్శలు గుప్పించుకుంటున్నారు. పది సంవత్సరాలు పార్టీ కొరకు, నేత గెలుపు కొరకు కష్టపడ్డ కార్యకర్త, నాయకులకు పార్టీ పదవుల్లో,నామినేటెడ్ పదవుల్లో , స్థానిక సంస్థల్లో టికెట్ అవకాశం ఇవ్వాలని రాజకీయ విశ్లేషకులు, మేధావులు, వలువురు చర్చించుకుంటున్నారు.

### ఈసారైనా అజీమ్ ఖాన్ కు నామినేటెడ్ పోస్టు వరించేనా..?



సీనియరు నాయకుడు, కరుడ గట్టిన కాంగ్రెస్ వాది... 45 సంవత్సరాల ఎన్ ఎస్ ఐ యూ విద్యార్థి నాయకునిగా అప్పటి నుండి ఇప్పటి వరకు సుదీర్ఘంగా కాంగ్రెస్ పార్టీలో సేవలు చేస్తున్నాడు. మంథని, ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో సీనియర్ కాంగ్రెస్ నాయకులకు అజీమ్ ఖాన్ అంటే తెలియని వారు ఉండరు. ఉమ్మడి ఏపీ మాజీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాద రావు శిష్యునిగా మంచి పేరు సంపాదించుకున్నారు. దుద్దిళ్ల శ్రీపాద రావు కుటుంబానికి విదేయుడిగా ఉంటూ వస్తున్నారు.అప్పటి నుండి ఇప్పటి వరకు అవకాశం కొరకు పార్టీలు మారకుండా నమ్ముకున్న కాంగ్రెస్ పార్టీ కోరకు తమ నాయకునిగా గెలుపు కొరకు శ్రమిస్తూ... వస్తున్నారు. ఎప్పుడు దుద్దిళ్ల కుటుంబమమే తమ ఆరాధ్య దైవంగా భావిస్తూ వస్తున్నారు. అజీమ్ ఖాన్ కు ఇప్పటి వరకు ఎలాంటి ఆస్తులు కూడా లేవు. స్వంత ఇల్లు లేదు. కిరాయి ఇంట్లో ఉంటూన్నాడు. పార్టీలు మారకుండా... ఒక నాయకున్ని ఒక పార్టీనే నమ్ముకునీ నిరంతరం పార్టీ నాయకుని కొరకు శ్రమించే వారికి పార్టీలో పదవుల్లో గానీ నామినేటెడ్, ఇతర పదవుల్లో అవకాశం ఇవ్వాల్సిన అవసరం ఉంది. ఈ సారైన అజీమ్ ఖాన్ ను మంథని నుండి నామినేటెడ్ పోస్ట్ వర్తిస్తుంధో...? లేదో...? చూడాలనీ రాజకీయ విశ్లేషకులు,ప్రజా సంఘాలు, పలువురు చర్చించుకుంటున్నారు.

# మాస్ వలయంలో నితిన్ తప్పటడుగులు



నిన్న విడుదలైన తమ్ముడు పబ్లిక్ టాక్, రివ్యూలు అభిమానులను కలవరానికి గురి చేస్తున్నాయి. కనీసం యావరేజ్ అనిపించుకునే స్థాయిలోనూ స్పందన లేకపోవడం బయ్యర్ వర్గాలను నిరాశపరుస్తోంది. భారీ ఓపెనింగ్ ఆశించకపోయినా నితిన్ స్థాయి కంటే తక్కువగా నమోదు కావడం ఫ్యాన్స్ జీర్ణించుకోలేకపోతున్నారు. నిర్మాత దిల్ రాజు అంతా తానై ప్రమోషన్లు చేసినా సరే దానికి తగ్గ ఫలితం కనీసం సగం కూడా దక్కేలా లేదు. ఫస్ట్ డే కలెక్షన్లు, రెస్పాన్స్ చూస్తుంటే మొదటి వీకెండ్ కే ఎదురీదడం తప్పేలా లేదు. సాధారణంగా ఇలాంటి పెద్ద బడ్జెట్ సినిమాలకు కనిపించే సక్సెస్ మీట్ల హడావిడి తమ్ముడికి జరగలేదు.

ప్రాక్టికల్ గా చూస్తే నితిన్ పూర్తిగా మాస్ వలయంలో చిక్కుకుపోయి తప్పటడుగులు వేస్తున్న వైనం కనిపిస్తోంది. మాచర్ల నియోజకవర్గం, ఎక్స్ ట్రాడినరి మ్యాన్, రాబిన్ హుడు, తమ్ముడు ఈ నాలుగు సినిమాల్లోనూ ఒక కామన్ పాయింట్ గమనించవచ్చు. ఏదో ఒక ఊరు లేదా కుటుంబం విలన్ వల్ల ప్రమాదంలో ఉంటే హీరో వెళ్లి వీరోచితంగా పోరాడి రక్షించడం. ఇది కన్విన్సింగ్ గా చూపించడం కోసం యాక్షన్ ఎపిసోడ్లు, మాస్ ఎలిమెంట్లు ఓవర్ డోస్ లో దట్టించడం. ఈ దర్శకులందరూ నితిన్ ని హ్యాండిల్ చేసే విషయంలో ఇదే పొరపాటుని రిపీట్ గా చేస్తూనే రావడం ఒకే ఫలితాన్ని మళ్ళీ మళ్ళీ ఇస్తోంది. ఇది విశ్లేషించుకోవాలి. నితిన్ వీలైనంత త్వరగా స్కూల్ మార్చాలి. ఇష్క్, గుండె జారీ గల్లంతయ్యిందే, అఆ తరహా సాఫ్ట్ అండ్ లవ్ ఎంటర్ టైనర్స్ వైపు షిఫ్ట్ అయిపోవాలి. ఫ్యామిలీ ఆడియన్స్ కి దగ్గరయ్యేందుకు ఎలాంటి కథలు కావాలో వాటిని గుర్తించాలి. నాని తరహా మోడల్ సెట్ చేసుకోవాలి. దసరా చేసిన వెంటనే హాయ్ నాన్నకు వెళ్లిన న్యాచురల్ స్టార్ రిస్క్ ని గుర్తు చేసుకోవాలి.

# చరణ్ డిజాస్టర్ దర్శకుడితో సల్మాన్ మూవీ




బాలీవుడ్ కండలవీరుడు సల్మాన్ ఖాన్ హిట్టు కోసం ఎంతగా తపించిపోతున్నాడో చూస్తున్నాం. సికందర్ ఆశలు తీరుస్తుందేమో అనుకుంటే అదింకా దారుణంగా పోయి సక్సెస్ ఊపులో ఉన్న రష్మిక మందన్నకే డిజాస్టర్ ఇచ్చింది. భాయ్ అంటూ అభిమానులు ప్రేమగా పిలుచుకోవడం ఇప్పుడు బాధగా మారిపోయింది. ఆరోగ్యాన్ని లెక్క చేయకుండా సినిమాల కోసం కష్టపడుతున్నానని చెబుతున్న సల్మాన్ ఖాన్ నిర్ణయాలు తీసుకోవడంలో పదే పదే తప్పటడుగులు వేయడాన్ని స్వంత ఫ్యాన్స్ తప్పుబడుతున్నారు. తాజాగా భాయ్ కొత్త మూవీ బాటిల్ అఫ్ గాల్వన్ ప్రకటించారు. ఫస్ట్ లుక్ పోస్టర్ వచ్చేసింది. ఇది కాదు అసలు విశేషం. ఈ గాల్వన్ దర్శకుడు అపూర్వ లఖియా. ఎక్కడో విన్నట్టు ఉంది కదూ. రామ్ చరణ్ బాలీవుడ్ డెబ్యూ తుఫాన్ / జంజీర్ తెరకెక్కించింది ఇతనే. అమితాబ్ బచ్చన్ కల్ట్ క్లాసిక్ రీమేక్ చేసే క్రమంలో తీసికట్టు కథా కథనాలతో చరణ్ ట్రోలింగ్ బారిన పడేలా చేశాడు. తర్వాత ఏమైనా ట్రాక్ రికార్డు మారిందా అంటే అదీ లేదు. ఈ పన్నెండు సంవత్సరాల కాలంలో కేవలం ఒకే సినిమా హసీనా పార్కర్ తీశాడు. అది కూడా అట్టర్ ఫ్లాపే. క్రాక్ డౌన్ అనే వెబ్ సిరీస్ చేశాడు కానీ అది కూడా సోసోగానే వెళ్ళింది. కెరీర్ మొత్తం మీద చెప్పుకోదగ్గ సినిమా షూట్ అవుట్ అట్ లోఖండ్ వాలా, ఆపరేషన్ ఇస్తాన్ బుల్ మాత్రమే. క్రేజ్ ఉన్న డైరెక్టర్ల వెంటపడకుండా సల్మాన్ ఖాన్ ఇలా ఫ్లాప్ దర్శకులను ఎంచుకోవడం పట్ల ఫ్యాన్స్ విస్మయం వ్యక్తం చేస్తున్నారు. షారుఖ్ ఖాన్ ఒకపక్క జవాన్, పఠాన్ లతో సూపర్ కంబ్యాక్ ఇచ్చాడు. నిర్మాణంలో ఉన్న కింగ్ అప్పుడే అంచనాలు పెంచేస్తోంది. అమీర్ ఖాన్ సితారే జమీన్ పర్ తో సక్సెస్ అందుకున్నాడు. అక్షయ్ కుమార్ హిట్టు ఫ్లాపుతో సంబంధం లేకుండా వేగంగా సినిమాలు చేస్తున్నాడు. ఎటొచ్చి ఎదురీదుతున్నది సల్మాన్ ఖాన్ ఒక్కడే. మరి బ్యాటిల్ అఫ్ గాల్వన్ అయినా ఊరట ఇస్తుందేమో చూడాలి. ఎటొచ్చి అందరి అనుమానం అపూర్వ లఖియా మీదే ఉంది. చూడాలి ఏం చేస్తాడో.

# బుచ్చిబాబు గురించి రెహమాన్ ఎలివేషన్లు



ఇటీవలే విడుదలైన థగ్ లైఫ్ డిజాస్టర్ గురించి కమల్ హాసన్ ఫ్యాన్స్ కన్నా ఎక్కువ టెన్షన్ పడింది రామ్ చరణ్ అభిమానులే. ఎందుకంటే దానికి సంగీతం ఇచ్చిన ఏఆర్ రెహమానే పెద్దికి మ్యూజిక్ డైరెక్టర్ కావడం వల్ల తమ హీరోకు ఎలాంటి అవుట్ ఫుట్ ఇస్తాడోననే టెన్షన్ వాళ్లలో ఉంది. అయితే రెహమాన్ చెబుతున్న మాటలు వింటే దర్శకుడు బుచ్చిబాబుని తక్కువంచనా వేయడానికి లేదనిపిస్తోంది. పెద్దిలో ఒక్కో పాటకు బుచ్చి మూడు రెఫరెన్సులు ఇచ్చాడట. వాటిని ఆధారంగా చేసుకుని తనకు బెస్ట్ ఇవ్వమని అడిగాడట. వాటిలో అధిక శాతం ఒకప్పుడు రెహమాన్ ఇచ్చిన ఛార్ట్ బస్టర్ సాంగ్స్ కావడం గమనించాల్సిన విషయం. ఇది జరిగిన తర్వాతే బుచ్చిబాబు మ్యూజిక్ టేస్ట్ ఎంత గొప్పదో తనకు అర్థమయ్యిందని రెహమాన్ చెప్పడం చూస్తే పెద్దికి ఎలాంటి వర్క్ జరుగుతోందో అర్థం చేసుకోవచ్చు. నిజానికి టీజర్ బిజిఎంతోనే చాలా డౌట్లు తీరిపోయాయి. మణిరత్నం లాంటి వాళ్ళకే బెస్ట్ ఇవ్వలేకపోతున్న రెహమాన్ కేవలం ఒక్క సినిమా అనుభవమున్న బుచ్చిబాబుకి ఎలాంటి ట్యూన్స్ ఇస్తాడోననే అనుమానం సహజం. అయితే మనోడు అంత ఆషామాషిగా వదలడం లేదట. బ్రతిమాలి, బామాలి, తన అభిమానాన్ని ప్రదర్శించి గత కొన్నేళ్లలో ఏఆర్ రెహమాన్ ఏ సినిమాకు ఇవ్వని గొప్ప స్కోర్ చేయించుకుంటున్నాడని ఇన్ సైడ్ టాక్. ఇది నిజమైతే మంచిదే. అసలే రామ్ చరణ్ ఫ్యాన్స్ ఆకలి మీద ఉన్నారు. గేమ్ ఛేంజర్ డిజాస్టర్ తర్వాత సాలిడ్ బ్లాక్ బస్టర్ కోసం ఎదురు చూస్తున్నారు. అది పెద్దితో తీరుతుందనే నమ్మకం వాళ్ళలో బలంగా ఉంది. ఇంకా రిలీజ్ కు పది నెలల టైం ఉన్నప్పటికీ ఇప్పటికే సగం దాకా షూటింగ్ పూర్తి చేసిన బుచ్చిబాబు ఈ నెలలోనే పాటల చిత్రీకరణ షురూ చేయబోతున్నాడు. శివరాజ్ కుమార్, జగపతి బాబు తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్న పెద్దిలో జాన్వీ కపూర్ గ్లామర్ ప్రత్యేక ఆకర్షణ కానుంది. వచ్చే ఏడాది మార్చి 27 విడుదల కాబోతున్న ఈ స్పోర్ట్స్ విలేజ్ డ్రామాకు అప్పుడే బిజినెస్ ఎంక్వయిరీలు పీక్స్ లో ఉన్నాయి.

# రూరల్ కామెడీ ఎంటర్‌టైనర్



రానా దగ్గుబాటి స్పిరిట్ మీడియా ఈసారి 'కొత్తపల్లిలో ఒకప్పుడు' అనే రూరల్ కామెడీ ఎంటర్‌టైనర్‌ని ప్రేక్షకులు ముందుకు తీసుకొస్తోంది. నటి, నిర్మాత ప్రవీణ పరుచూరి ఈ సినిమాతో డైరెక్టర్‌గా పరిచయం అవుతున్నారు. పరుచూరి విజయ ప్రవీణ ఆర్ట్స్ నిర్మించిన ఈ చిత్రం పల్లెటూరి జీవితాన్ని, సరదాలని అద్భుతంగా చూపించనుంది. తాజాగా ఈచిత్ర టీజర్‌ను మేకర్స్ రిలీజ్ చేశారు. గాసిప్‌తో సందడి చేసే పల్లెటూరి నేపథ్యంలో సాగే చిత్రమిది. మనోజ్ చంద్ర రికార్డ్ డ్యాన్స్ స్టూడియోని నడుపుతున్న యువకుడిగా కనిపించాడు. అతను డ్యాన్స్ పార్ట్నర్ కోసం వెదుకుతున్నప్పుడు ఊహించని సమస్యలలో చిక్కుకుంటాడు. రిఫ్రెష్‌గా ఉండే రస్టిక్ టోన్‌లో కొత్తపల్లి ఆకట్టుకుంది. సినిమాటోగ్రాఫర్ పెట్రోస్ ఆంటోనియాడిస్ గ్రామీణ జీవితాన్ని అద్భుతంగా చూపించాడు. మణిశర్మ సంగీతం సమకూర్చగా, వరుణ్ ఉన్ని అందించిన నేపథ్య సంగీతం టీజర్‌లో ఫన్‌ని ఎలివేట్ చేసింది. ఈ చిత్రంలో మోనికా టి, ఉషా బోనెల కూడా ప్రముఖ పాత్రల్లో నటించారు. వీరి పెర్ఫార్మెన్స్ చాలా నేచురల్‌గా ఆకట్టుకున్నాయి. గురుకిరణ్ బత్తుల కథ, సంభాషణలను అందించారు. డైరెక్టర్ ప్రవీణ పరుచూరి నెరేటివ్‌కి చక్కని సున్నితత్వాన్ని తీసుకువచ్చారు. టీజర్ అందరినీ ఆకట్టుకుంది. సినిమాపై ఆసక్తిని పెంచింది. ఈ చిత్రం జూలై 18న థియేటర్లలో విడుదల కానుంది అని చిత్ర యూనిట్ తెలిపింది.

# నయనతార పోస్టు వైరల్.. విఘ్నేష్‌తో విడాకులు?



హీరోయిన్ నయనతార, దర్శకుడు విఘ్నేష్ శివన్ ప్రేమించి పెళ్లి చేసకున్నారు. పెళ్లి జరిగిన తరువాత వైవాహిక జీవితం ఆనందంగా సాగింది. విఘ్నేష్ కంటే ముందు శింబు, ప్రభుదేవాలతో నయనతార ప్రేమాయణం కొనసాగించింది. ఇద్దరితో విభేదాలు రావడంతో ప్రేమకు ఫుల్‌స్టాప్ పెట్టి విఘ్నేష్ ను పెళ్లి చేసుకుంది. ప్రస్తుతం నయనతార, విఘ్నేష్ దంపతులకు సరోగసీతో ఇద్దరు పిల్లలకు జన్మనించారు. సోషల్ మీడియాలో నయనతార యాక్టివ్‌గా ఉంటారు. సామాజిక మాధ్యమాల్లో తార ఒక పోస్టు చేసి డిలీట్ చేశారు. తెలివి తక్కువ వ్యక్తిని పెళ్లి చేసుకున్నప్పుడు వివాహం అనేది పెద్ద తప్పు అవుతుందని, భర్త చేసే పనులకు భార్య బాధ్యత వహించాల్సిన అవసరం లేదని నయనతార తెలిపారు. పురుషులు మెచ్యూర్‌గా ఉండరని, తనని ఒంటరిగా వదిలేయాలని కోరారు. తన భర్తతో ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొన్నానని సోషల్ మీడియాలో పోస్టు చేశారు. పోస్టు చేసిన వెంటనే నయనతారా డిలీట్ చేశారు. ఈ పోస్ట్ స్క్రీన్ షాట్ రూపంలో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. నయనతార, విఘ్నేష్ మధ్య గొడవలు జరుగుతున్నాయని

# 'మిస్టీరియస్'.. ఆద్యంతం ఆసక్తికరం



అలనాటి నటుడు నాగభూషణం మనవడు అబిద్ భూషణ్ హీరోగా, బిగ్ బాస్ ఫేమ్ రోహిత్ సహాని హీరోయిన్‌గా వస్తున్న చిత్రం 'మిస్టీరియస్'. ఆష్లీ క్రియేషన్స్ బ్యానర్ పై ఉషా, శివాని నిర్మించిన ఈ చిత్రానికి మహి కోమటిరెడ్డి దర్శకత్వం వహించారు. రియా కపూర్, మేఘనా రాజ్‌పుత్ ప్రధాన పాత్రల్లో తెరకెక్కిన ఈ చిత్ర టీజర్‌ను మేకర్స్ ఘనంగా లాంచ్ చేశారు. ఈ సందర్భంగా డైరెక్టర్ మహి కోమటిరెడ్డి మాట్లాడుతూ, 'సస్పెన్స్ జోనర్‌లో వస్తున్న ఈ సినిమా ఆడియన్స్‌కి సరికొత్త ఎక్స్‌పీరియన్స్ ఇస్తుంది. తాజాగా టీజర్‌కి వచ్చిన రెస్పాన్స్‌తో సినిమా సక్సెస్ పై మరింత కాన్ఫిడెన్స్ పెరిగింది' అని అన్నారు. 'సినిమాని ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా నిర్మించాం. టీజర్ అందరికీ నచ్చడం సంతోషంగా ఉంది. ఇప్పటివరకు ఎన్నో సస్పెన్స్ థ్రిల్లర్స్ వచ్చాయి. వాటితో పోలిస్తే మా సినిమా చాలా వినూత్నంగా ఉంటుంది. ఆద్యంతం ఆసక్తికరంగా ఉంటూ ప్రేక్షకుల్ని సీట్ ఎడ్జ్‌లో కూర్చోబెడుతుంది. ఫ్యూచర్లో కూడా మరిన్ని మంచి సినిమాలతో ఆడియన్స్‌ని ఎంటర్‌టైన్ చేస్తాం' అని నిర్మాతలు ఉషా, శివాని తెలిపారు. నాయకానాయికలు అబిద్ భూషణ్, రోహిత్ సహాని మాట్లాడుతూ, 'ఇంతమంచి అవకాశాన్ని ఇచ్చిన డైరెక్టర్, ప్రొడ్యూసర్స్‌కి చాలా థ్యాంక్స్, ఇప్పటికే రిలీజ్ అయిన రెండు పాటలు మంచి టాక్ తెచ్చుకోవడంతో పాటు టీజర్‌కి కూడా మంచి అప్లాజ్ రావడం ఆనందంగా ఉంది' అని అన్నారు. బలరాజ్ వాడి (కన్నడ నటుడు), ఆకునూరి గౌతమ్,భోగిరెడ్డి శ్రీనివాస్, రాజమౌళి(జబర్దస్త్), గడ్డం నవీన్ (జబర్దస్త్), లక్ష్మి, వేణు పోల్సాని తదితరులు నటిస్తున్న ఈచిత్రానికి కథ, స్క్రీన్ ప్లే, దర్శకత్వం: మహి కోమటిరెడ్డి, నిర్మాత: జరు వల్లందాస్, పాటలు- సంగీతం: రాజా, కెమెరా %-% ఎడిటింగ్: పరవస్తు దేవేంద్ర సూరి (దేవా), ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: రామ్ ఉప్పు.

# అంబర్ పేట గౌడ సంఘం ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా నూతన కార్యవర్గం ఎన్నిక




అంబర్ పేట ( ప్రశ్న న్యూస్) అంబర్ పేట గౌడ సంఘం నూతన కార్యవర్గాన్ని 2025 -27 సంవత్సరాలకు గాను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. చైర్మన్ గా బత్తిని రవీందర్ గౌడ్, అధ్యక్షులుగా పంజాల గిరిధర్ గౌడ్, ఉపాధ్యక్షులుగా నదిపల్లి శ్రీహరి గౌడ్, బింది మల్లికార్జున్ గౌడ్, రుద్రగోని శ్రీధర్ గౌడ్, మలక్ పేట్ సతీష్ గౌడ్, ప్రధానకార్యదర్శిగా తొలుపునూరి క్రిష్ణగౌడ్, జాయింట్ సెక్రెటరీలుగా పంజాల మహేష్ గౌడ్, పంజాల వెంకటేష్ గౌడ్, కోశాధికారిగా చెరుకు రమణ గౌడ్, కార్యనిర్వహక కార్యదర్శులుగా రంగ ప్రదీప్ గౌడ్, మారేడుపల్లి రోహిత్ రాజ్ గౌడ్ ఎన్నికయ్యారు.ఎన్నికల అధికారులుగా కె.దశరథ్ గౌడ్, జి.రాజేందర్ గౌడ్, కె.అంజన్ దాస్ గౌడ్, బి.సురేందర్ గౌడ్, జె.ఓంకార్ గౌడ్ లు వ్యవహరించారు.

# బీసీల రాజ్యాధికారం సాధించడమే మా లక్ష్యం

**బచ్చన బోయిన శ్రీనివాసులు యాదవ్**

**ప్రభుత్వం కీలక పదవులను బీసీలకే కేటాయించాలి**

**జూన్ 15 న మన ఆలోచన సాధన సమితి**

**జెండా ఆవిష్కరణ విజయవంతం చేయాలి**



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** మన ఆలోచన సాధన సమితి (మాస్) ఆధ్వర్యంలో ఉదయం 10 గంటలకు135 గ్రామాలు 37 నియోజకవర్గాల నుండి 540 మందితో, బీసీ కార్యనిర్వాహకుల చైతన్య సదస్సు నాగోల్ లోని మన ఆలోచన సాధన సమితి (మాస్) ప్రధాన కార్యాలయం లో వ్యవస్థాపక అధ్యక్షులు కటకం నర్సింగ్ రావు అధ్యక్షతన నిర్వహించలని నిర్ణయించారు. ఈ కార్యక్రమనికి రాష్ట్ర వ్యాప్తంగా పలు గ్రామాల ప్రాంతాల నుండి జూన్ 15 న మాస్ జెండా ఆవిష్కరణ ఘనంగా నిర్వహించబోతున్నామని సభను విజయవంతం చేస్తామని శ్రీనివాసులు యాదవ్ అన్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా బీసీ యువకులు, నాయకులు పెద్ద ఎత్తున పాల్గొంటున్నారని అందరూ ఏకధాటిగా రోజురోజుకు బీసీ అభివృద్ధికి తోడ్పడుతున్నారని అలాగే అగ్రకుల ఆధిపత్య పోరుకు విస్తుపోతున్న ప్రజలు సర్వత్ర విమర్శలు ఎదురవుతున్నాయి అని అన్నారు బీసీలకు అన్యాయం జరుగుతే ఎంతటి వరకు వెళ్లడానికైనా బీసీ బిడ్డలు సిద్ధంగా ఉన్నారని అని మన ఆలోచన సాధన సమితి (మాస్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బచ్చనబోయిన శ్రీనివాసులు యాదవ్ విస్మయం వ్యక్తం చేశారు.

# జర్నలిస్ట్ గర్దాస్ ప్రసాద్ గుండెపోటుతో మృతి



**సిరిసిల్ల( ప్రశ్న న్యూస్)** నియోజకవర్గ టీవీ9 రిపోర్టర్ గర్దాస్ ప్రసాద్ (45) శనివారం వేకువ జామున గుండెపోటుతో మృతి చెందారు. గర్దాస్ ప్రసాద్ గత కొన్ని సంవత్సరాలుగా మీడియా రంగంలో పనిచేస్తూ సిరిసిల్ల జిల్లాలో మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించి ప్రజలతోపాటు, జిల్లాలోని అధికారులతో మంచికి మారుపేరుగా సత్సంబంధాలు కలిగి ప్రజా సమస్యలను మీడియాతో పరిష్కరిస్తూ తనదైన ముద్ర వేశారు. అయితే దురదృష్టవశాత్తు ప్రసాద్ గుండెపోటుతో మృతి చెందడంతో జిల్లాలోని వివిధ మీడియా ప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల నేతలు సంతాపం వ్యక్తం చేస్తున్నారు. మృతుడికి భార్య కుమారుడు, కుమార్తెలు వున్నారు. ప్రసాద్ మృతితో ఆయన స్వస్థలం వేములవాడ తో పాటు సిరిసిల్లలో నియోజకవర్గల్లో తీవ్ర విషాదచాయాలు అలుముకున్నాయి.

# 2025 మెడికల్ ఎక్సలెన్స్ అవార్డ్ అందుకున్న డాక్టర్ అమరేశ్వర్



**హైదరాబాద్(ప్రశ్న న్యూస్)** రాష్ట్ర వ్యాప్తంగా వైద్య రంగంలో విశిష్ట సేవలు అందించిన పలువురు డాక్టర్లకు హైదరాబాద్ రాజ్ భవన్ లో గవర్నర్ చేతుల మీదుగా సత్కారించారు. ఈ కార్యక్రమం లో జగిత్యాల జిల్లా మెట్ పల్లి కి చెందిన ఎండీ డాక్టర్ అమరేశ్వర్ ఎంపిక కావడం తో హైదరాబాద్ కలెక్టర్ దాసరి హరి చందన చేతుల మీదుగా సన్మానం చేసి జ్ఞాపికను అందజేశారు. జగిత్యాల జిల్లా నుండి ఎంపిక కావడం తో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ సభ్యులు, పట్టణ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

# కంప్యూటర్ కోర్సుల్లో ఆన్ లైన్ శిక్షణకు దరఖాస్తుల స్వీకరణ



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** కేంద్ర ప్రభుత్వ సంస్థ నేషనల్ స్కిల్ అకాడమీ ఆధ్వర్యంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డేటా సైన్స్, బిగ్ డేటా కోర్సులతో పాటు 100కి పైగా కంప్యూటర్ సాఫ్ట్వేర్ కోర్సుల్లో ఆన్ లైన్ ద్వారా శిక్షణ ఇస్తున్నట్లు అకాడమీ డైరెక్టర్ అడప వెంకట్ రెడ్డి తెలిపారు. శిక్షణ కోసం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులను చేసుకోవాలని ఆయన ఒక ప్రకటనలో సూచించారు. ఈ ప్రోగ్రామ్ ఇంటర్ పాస్, ఇంజినీరింగ్ , డిగ్రీ, పీజీ, పాలిటెక్నిక్ డిప్లొమా విద్యార్థులు ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.

నేషనల్ స్కిల్ అకాడమీ విద్యార్థులు సరికొత్త సాఫ్ట్వేర్ టెక్నాలజీలలో తమ నైపుణ్యాలను పెంచుకోవడానికి ఒక ప్రత్యేకమైన అవకాశాన్ని అందిస్తోందన్నారు. దరఖాస్తుదారులు 100కి పైగా కంప్యూటర్ సాఫ్ట్వేర్ కోర్సుల నుండి ఏదైనా కోర్సు ను ఎంపిక చేసుకోవచ్చన్నారు. సైబర్ సెక్యూరిటీ, ఏఐ, డేటా సైన్స్, బిగ్ డేటా, క్లౌడ్ కంప్యూటింగ్, ఎథికల్ హ్యాకింగ్, పైథాన్, మెషిన్ లెర్నింగ్, బిజినెస్ అనలిటిక్స్ తదితర కోర్సులు ఉన్నాయని అన్నారు. అదనపు కోర్సులలో ఫుల్ స్టాక్ డెవలప్‌మెంట్, ప్రాజెక్ట్ మేనేజ్‌మెంట్, బ్లాక్ చెయిన్, డీప్ లెర్నింగ్, సెలీనియం, సేల్స్‌ఫోర్స్, జావా, ఒరాకిల్, సాఫ్ట్వేర్ ఇంజనీరింగ్, సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్, వెబ్ డిజైన్ కోర్సులతో పాటు 100కి పైగా కంప్యూటర్ సాఫ్ట్వేర్ కోర్సుల నుండి ఏదైనా కోర్సు ఎంపిక చేసుకోవచ్చని తెలిపారు. కోర్సులు ఈ - లెర్నింగ్ ద్వారా ఆన్‌లైన్‌లో శిక్షణ అందించబడుతుంది, తర్వాత పరీక్షలను నిర్వహిస్తారు. పాస్ అయిన విద్యార్థులు కేంద్ర ప్రభుత్వ ఆమోదించిన సర్టిఫికేట్‌ను అందుకుంటారు.

కోర్సు వ్యవధి 2 నెలల నుండి 12 నెలల వరకు ఉంటుంది, సబ్జెక్ట్‌లో ఇన్ డెప్త్ నాలెడ్జ్ పొందేందుకు విద్యార్థులకు ఇది చక్కటి అవకాశంగా నిలుస్తోందని అన్నారు. అప్లికేషన్ సమాచారం ఆసక్తి గల అభ్యర్థులు www.national-skillacademy.in లో ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు. వివరాలకు ఫోన్: 9505800050 లో సంప్రదించాలని కోరారు. ఆసక్తి గల అభ్యర్థులు ఈనెల 18వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# తాడ్వాయి మండలం కాల్వపల్లి గ్రామంలో మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ బడే నాగజ్యోతికి వ్యతిరేకంగా నిరసనలు

- ఉన్న ఊరు కన్న తల్లి లాంటిది అంటారు , ఆ కన్న తల్లి లాంటి ఊరికి ఏం అభివృద్ధి చేశారు గ్రామ ప్రజలకు చెప్పాలి
- గత పదేండ్ల బీ ఆర్ ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు కాల్వపల్లి గ్రామానికి ఎన్ని డబుల్ బెడ్రూమ్ ఇండ్లు ఇచ్చారో చెప్పాలి
- బడే నాగ జ్యోతి జెడ్పీ వైస్ చైర్మన్ గా , జెడ్పీ చైర్మన్ గా పదవులలో ఉండి ములుగు జిల్లాకే కాదు , మా కాల్వపల్లీ గ్రామానికి ఏం చేశారో, ఏ కుటుంబానికి అండగా ఉన్నారో చెప్పాలి
- కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మన తాడ్వాయి మండలములో ఏ గ్రామానికి ఇవ్వని ఇళ్లు మన కాల్వపల్లీ గ్రామానికి 50 ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చారు
- బడే నాగ జ్యోతి వచ్చిన ఇందిరమ్మ ఇళ్ల ను రిజక్ట్ చెయ్యాలని చూస్తున్నారు, మీరు మా గ్రామాన్ని అభివృద్ది చేయకున్నా పర్వాలేదు కానీ , జరగబోయే గ్రామ అభివృద్ధికి అడ్డుపడకండి
- బడే నాగ జ్యోతి రాష్ట్ర మంత్రి వర్యులు సీతక్క పై తప్పుడు ఆరోపణలు చేయడం పద్ధతి కాదు

**ములుగు(ప్రశ్న న్యూస్)** ములుగు జిల్లా తాడ్వాయి మండలం , కాల్వపల్లీ గ్రామంలో మంత్రి సీతక్క పై బడే నాగ జ్యోతి చేస్తున్న అసత్య ఆరోపణలకు నిరసనగా కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామంలో ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా కాల్వపల్లి గ్రామ మహిళలు మాట్లాడుతూ మేము మన ఊరికి మంచి చేస్తావని నిన్ను ఊరంతా కలసి ఏకగ్రీవంగా సర్పంచ్ చేసినం , తాడ్వాయి జెడ్పీటీసీ గా గెలిపించినం అయిన కూడ మాకు కరోనా సమయంలో , గత సంవత్సరం వరదలు వచ్చినప్పుడు కూడా కనీసం మా ఊరికి వచ్చి ఏ కుటుంబాన్ని కూడ పరామర్శించిన సందర్భం లేదు , గత కొన్ని రోజులుగా మంత్రీ సీతక్క నీ విమర్శించడం పనిగా పెట్టుకొని అసత్య ఆరోపణలు చేస్తూ చిల్లర రాజకీయాలు చేయడం మంచి పద్దతి కాదు అనీ అన్నారు.సీతక్క మాకు ఏ కస్ట మచ్చిన అండగా ఉంటుందని, కరోనా సమయంలో మరియు వరదలు వచ్చినప్పుడు స్వచ్ఛంద సంస్థల ఆద్వర్యంలో మాకు నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. కనీసం బడే నాగ జ్యోతి మా గ్రామానికి తట్టెడు మట్టి కూడ పొయ్యలేదు . కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని ఓర్చుకోలేక అసత్య ప్రచారాలు చేస్తూ చిల్లర రాజకీయాలు చేయడం సిగ్గుచేటు అని అన్నారు.



# ఘనంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు చెన్నం హనుమంతరావు జన్మదిన వేడుకలు



బూర్గంపహాడ్ (ప్రశ్న న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం సారపాకలో, సీనియర్ రిపోర్టర్ బూర్గంపహాడ్ ప్రెస్ క్లబ్ మీడియా వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు చెన్నం హనుమంతరావు జన్మదిన వేడుకలు ప్రెస్ క్లబ్ లో ఘనంగా నిర్వహించారు. కేక్ కటింగ్ అనంతరం ప్రెస్ క్లబ్ సభ్యులు అధ్యక్షుడిని పూలమాల వేసి శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేస్తూ ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ సెక్రటరీ యడారి శివరామకృష్ణ, క్లబ్ సభ్యులు రాజేష్ రెడ్డి, రవికుమార్, సుధీర్, నవీన్, రాజు, ఆర్ వెంకట్, బాబాజీ, సుధాకర్, రాజా, భరత్ కుమార్ , మదార్, సాలయ్య , కిరణ్, శ్రీనివాస్, లక్ష్మణ్, తదితర సభ్యులు పాల్గొన్నారు.

# ఎగ్జిబిషన్ గ్రౌండ్స్ లో చాతుర్మాస ప్రవచనాలు



**కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్)** సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు పరిధిలో ఉన్న బాంటియా గార్డెన్స్ లో విలేకరుల సమావేశంలో జైన్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన గురువు. ప్రపంచ శాంతి, మానవ జీవన ప్రమాణాలు మెరుగుపరుచుకోవడంతో పాటు లోక కళ్యాణార్థం లోక కళ్యాణకారి దివ్య సత్సంగ చాతుర్మాస సమితి ఆధ్వర్యంలో 2025 చతుర్మాస్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చాతుర్మాస్ సమితి ప్రతినిధులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి రాజస్థాన్ జోద్ పూర్ నుండి క్రాంతికారి ఔజస్వి ప్రవచన కారుడు గురు లలిత ప్రభువు ముఖ్యఅతిథిగా హాజరుకానున్నట్లు తెలిపారు. ఈ సత్సంగ కార్యక్రమాల కోసం జోద్ పూర్ నుండి లలిత ప్రభుజి ఆయన శిష్య బృందంతో కాలినడకన పాదయాత్ర చేస్తూ 1600 కిలోమీటర్లు ప్రయాణించి ఇక్కడికి చేరుకున్నట్లు చాతుర్మాస్ ప్రతినిధులు పేర్కొన్నారు. రేపు ఉదయం ఎగ్జిబిషన్ మైదానంలో లోక కళ్యాణకారి దివ్య సత్సంగ ప్రవచనాలు ప్రారంభం కానున్నట్లు తెలిపారు. జైన సమాజంతోపాటు ఉత్తర భారతీయులంతా పెద్ద ఎత్తున ఈ సత్సంగ కార్యక్రమాలకు హాజరుకానున్నట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా గురు లలిత ప్రభు మాట్లాడుతూ రెండు నెలల పాటు ఎగ్జిబిషన్ మైదానంలో జరిగే ప్రవచన సత్సంగంలో ప్రజలకు సందేశం ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. ప్రవచనాల మూలంగా మానవ జీవన ప్రమాణాలు మెరుగవుతాయని, సాంస్కృతిక ధార్మిక పరిరక్షణ, నైతిక విలువలు పెంపొందేందుకు దోహదపడతాయని అన్నారు. మానవ జీవనంలో సమాజం, తల్లిదండ్రులు, కుటుంబాల అంశాలపై కూడా ప్రవచనాలు ఉంటాయని రెండు నెలల పాటు అనేక అంశాలను ప్రవచనాల రూపంలో అందించనున్నట్లు తెలిపారు.దివ్య సత్సంగ ప్రవచనాలను ఆర్ విభాగాలుగా విభజించి ప్రతిరోజు ఉదయం నుండి సాయంత్రం వరకు వివిధ కార్యక్రమాల రూపకల్పన చేసినట్లు తెలిపారు. సానుకూల మానవ జీవన నిర్మాణ శైలి , జీవనంలో ప్రగతి సాధించేందుకు వ్యక్తిత్వ వికాసాన్ని ఎలా పెంపొందించుకోవాలనే అంశాలతో పాటు కష్టపడే తత్వం, ఆత్మవిశ్వాసాన్ని క్రోడీకరించుకుని జీవనగమనంలో ముందుకు వెళ్లే విధంగా అనేక ప్రవచనాలు ఉంటాయని అన్నారు. చతుర్మాసంలో 30 రోజులపాటు యోగా సాధన, ధ్యానం, ప్రాణాయామం,మితభోజనం వంటి అనేక క్రియల ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకుంటామని అన్నారు.

# బీజేపీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా ప్రతాప రామకృష్ణ 65వ జన్మదిన వేడుకలు

**- 65 కోడెలతో రాజన్న మొక్కు చెల్లింపు..**

**65 కిలోల కేక్ తో జన్మదిన వేడుకలు**

**- భజపా పట్టణాధ్యక్షులు : రాపెల్లి శ్రీధర్**



**వేములవాడ,(ప్రశ్న న్యూస్)** బీజేపీ వేములవాడ పట్టణ శాఖ అధ్యక్షులు డాక్టర్ రాపెల్లి శ్రీధర్ నేతృత్వంలో భాజపా సీనియర్ నాయకులు ప్రతాప రామకృష్ణ 65వ జన్మదిన వేడుకలు శనివారం రోజున ఘనంగా నిర్వహించబడ్డాయి.ఈ సందర్భంగా ఉదయం ప్రత్యేకంగా 65 కోడెలతో శ్రీ రాజన్నకు మొక్కు చెల్లించి, ఆధ్యాత్మిక శోభ చేకూర్చారు. అనంతరం 65 కిలోల భారీ కేక్ కట్ చేసి



పార్టీ నేతలు, కార్యకర్తలు జయజయకారాలతో జన్మదినాన్ని ఘనంగా జరుపుకున్నారు. వేడుకలలో భాగంగా అంబేద్కర్ విగ్రహం వద్ద సుమారు 300 మందికి అన్నదాన సేవాకార్యక్రమం, అలాగే 20 మందితో రక్తదాన శిబిరం నిర్వహించారు.

ఈ సందర్భంగా బీజేపీ పట్టణ అధ్యక్షులు రాపెల్లి శ్రీధర్ మాట్లాడుతూ“ప్రతాప రామకృష్ణ పార్టీకి ఎంతగానో సేవలందించిన నేత. సామాజిక సేవలో ఆయన స్ఫూర్తిదాయక పాత్ర పోషించారు. ఆయనను ఆదర్శంగా తీసుకుని ప్రతి కార్యకర్త పనిచేయాలి. ఈ జన్మదిన వేడుకలు మాకు ఒక కుటుంబ వేడుకలాంటివే,” అని తెలిపారు.ఈ కార్యక్రమాల్లో పెద్ద సంఖ్యలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

# రోడ్లు చిద్రం - ప్రయాణం నరకం

- నగర రోడ్లకు మరమత్తులేవి.?
- విస్తరిస్తున్న నగరానికి అనుగుణంగా కనీస వసతుల ఏర్పాటులో ప్రభుత్వం విఫలం
- డ్రైనేజీ వ్యవస్థ అస్థవ్యస్థం - రోడ్లపై పారుతున్న మురుగు నీరు
- డ్రైనేజీ పూడిక తీసేపనిలో నిర్లక్ష్యమే నేటి దుస్థితికి కారణం
- సంతోష్ నగర్ నుండి కోఠి వరకు ప్రయాణం నరకప్రాయం
- చిద్రమైన బడంగ్ పేట్ రోడ్లు - నిద్రమత్తులో కార్పోరేషన్ అధికారులు
- గుంతల రోడ్లపై పడి లేస్తు చచ్చి బతికి నత్తనడకలా ప్రయాణిస్తున్న వాహణదారుల జేబులకు చాలాన్ల చిల్లులు
- ప్రభుత్వం వెంటనే స్పందించి రోడ్ల మరమత్తులు చేసి ట్రాఫిక్ సమస్యకు పరిష్కరించాలి



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** ఇటీవల కురుస్తున్న వర్షాలకు రహదారులు చెర్వులుగా మారాయి.ఎక్కడ పడితే అక్కడ గుంతలు పడి వాహనాలకే కాదు నడవడానికి కూడా ఇబ్బందికర పరిస్థితులు తలెత్తాయి. అయితే కనీసం రోడ్లపై ఏర్పడిన గుంతలను పూడ్చేందుకు కూడా సర్కారు వద్ద చిల్లిగవ్వ లేక చేతులెత్తేశారు. ఇటీవల కురుస్తున్న వర్షాల వల్ల నగరంలోని పలు కాలనీలలో రహదారులన్నీ దెబ్బతిన్నాయి. మున్సిపాలిటీలు, కార్పోరేషన్లలోను ఇదే పరిస్థితి. దీంతో నగర ప్రజలు పడుతున్న గోస వర్ణనాతీతం. ఇదిలా ఉండగా రాష్ట్రంలో ఉన్న పల్లెలు, పట్టణాలు అనే తేడా లేకుండా రహదారులన్నీ పాడైపోయాయి. రాష్ట్ర ఆర్థిక పరిస్థితుల కారణంగా రోడ్ల మరమత్తులకు అవసరమయ్యే డబ్బును మంజూరు చేయకపోవడంతో ఎక్కడి పనులు అక్కడే ఆగిపోవడంతో గుంతలు పడిన రహదారలపై జనాలు ఫీట్లు చేస్తున్నారు. గతంలో ఎన్నడు లేని విధంగా రహదారులన్నీ దెబ్బతినడంతో కాలనీలలో నివాసముండే ప్రజలు బయటికి రావాలంటేనే బయపడుచున్నారు. దీనిపై అధికారులను ప్రశ్నిస్తే మరమ్మతులు చేసేందుకు బడ్జెట్ లేదని చేతులు ఎత్తేస్తున్నారు. ఫలితంగా కొత్త రహదారులు వేయకపోగా ఉన్న రహదారులను మరమ్మత్తులు చేయడం మరిచిపోయారు.



### చిద్రమైన బడంగ్ పేట్ రహదారులు

వర్షాలు పడితే ఇంటినుండి బయటికి వెళ్ళేలంటే నరకాన్ని చవిచూడాల్సిందే. కాలు పెడితే నడుము విరిగే పరిస్థితి. ఇక వాహనాలు నడిపే వారి పరిస్థితి మరీ దారుణం. పాలకుల నిర్లక్ష్య వైఖరి నగర ప్రజలకు శాపంగా మారింది. ఇదిలాఉండగా నగరంలోని పలు కాలనీల రోడ్లుపై చిన్నపాటి జలాశయాలే దర్శనమిస్తున్నాయి. బడంగ్ పేట్ నుండి బాలాపూర్ వెళ్ళే రహదారిపై భారీ గోతులు పడి ప్రయాణికులకు నరకప్రాయంగా మారింది. అయితే రోడ్డుపై ఏర్పడిన గుంతలకు తాత్కాలిక మరమ్మతులు చేయించలేని స్థితిలో కమీషనర్ ఉండడం గమనార్హం. అలాగే బడంగ్ పేట్ నుండి బాలాపూర్ చౌరస్తాకు వెళ్ళే రహదారి కూడా అధ్వాన స్థితికి చేరింది. ఈ రెండు మార్గాలలో కూడా అత్యధిక వాహణాలు ప్రయాణిస్తుండడంతో తరచు ఆటోలు, చిన్న చిన్న కార్లు గోతుల్లో ఇరుక్కు పోయి అవస్థలు పడుతు ప్రాణాలను చేతిలో పెట్టుకొని ప్రయాణిస్తిన్నారు. ఏమాత్రం ఏమరపాటు వహించిన ఆస్పత్రుల పాలయ్యే అవకాశం ఉంది. ఈ రోడ్లపై ఏర్పడిన గుంతలు ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని, వర్షాల వల్ల రోడ్లపై ఉన్న గుంతల్లో నీరు నిల్వడం వల్ల రోడ్డు కనిపించక గుంతలో పడి ప్రమాధాల బారిన పడుచున్నారని పలువురు ఆవేధన వ్యక్తం చేసారు. ఇక ముందు ముందు భారీ వర్షాలు పడే అవకాశాలు ఉన్నందున అధికారులు వెంటనే స్పందించి రోడ్ల మరమత్తులు చేయాలని ప్రజలు కోరుచున్నారు.

## మహిళా సంఘాలకు సర్కారు అండ

### డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** మహిళా సంఘాలకు రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తోందని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. అవకాశం ఉన్న ప్రతిచోటా మహిళలకు ఆర్థిక భరోసా ఇస్తామని చెప్పారు. ప్రజాభవన్ లో ఇందిరా మహిళా శక్తి సంబరాలు నిర్వహించారు. ఆర్టీసీకి అద్దె బస్సులు అందించిన మహిళా సంఘాలకు చెక్కులు పంపిణీ చేశారు. డిప్యూటీ సీఎంతో పాటు పొన్నం ప్రభాకర్, సీతక్క తదితరులు ఇందులో పాల్గొన్నారు.వ్యాపారం చేసుకునే మహిళలను ప్రోత్సహిస్తున్నామని భట్టి విక్రమార్క తెలిపారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయాలనే లక్ష్యంతో ముందుకెళ్తున్నట్టు చెప్పారు. ఐదేళ్లలో మహిళలకు రూ. లక్ష కోట్ల రుణాలు ఇవ్వాలనేది తమ లక్ష్యమన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం కల్పిస్తున్న లబ్ది గురించి మహిళలకు తెలియజేయాలని.. సర్కారు చేపడుతున్న కార్యక్రమాలపై చర్చ జరగాలని తెలిపారు. ఇందుకుగానూ గ్రామాలు, మండలాల్లో మహిళా సమాఖ్య సమావేశాలు ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. ఈ నెల 10 నుంచి 16 వరకు అసెంబ్లీ నియోజక వర్గాల్లో సమావేశాలు జరగనున్నాయని చెప్పారు. వడ్డీ లేని రుణాల నగదును చెక్కుల రూపంలో అందిస్తామన్నారు.

# విరిగిపడ్డ చెట్లు తప్పిన ప్రమాదం

- విద్యుత్ పునరుద్ధరించడంలో అధికారుల నిర్లక్ష్యం
- సంఘటన వద్ద నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారులు
- మాట ముచ్చట్లు తప్ప త్వరగా పని చేయించాలన్న చిత్తశుద్ధి లేని ఎడిఈ, ఎఈ





**తార్నాక (ప్రశ్న న్యూస్)** విద్యుత్ అధికారులు నిర్లక్ష్యం రోజుకు మితిమీరిపోతుంది. ఒక్కరోజు విద్యుత్ బిల్ కట్టకుంటె టక్కున కట్ చేసే అధికారులు ప్రజలకు సమస్యలు వచ్చినప్పుడు తీర్చడంలో మాత్రం నిమ్మకు నేరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. తార్నాక తాజా కిచెన్ పక్కన శనివారం దాదాపు నాలుగు గంటల సమయంలో రెండు చెట్లు గాలికి విరిగిపోయి, ద్విచక్ర వాహనాలు, కార్లపై పడ్డాయి ఎలాంటి ప్రాణ నష్టం జరగకపోవడంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు. దానితో విద్యుత్తు అంతరాయం ఏర్పడింది. విషయం తెలిసిన తర్వాత డిఆర్ఎఫ్ బృందం అక్కడికి చేరుకుంది. విద్యుత్ అధికారులు మెల్లగా రావడంతో ఇద్దరి సమన్వయం తో త్వరగా మరమ్మత్తులు చేయాలి కానీ విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం తీవ్రం కావడంతో మరమ్మత్తు పనులు దాదాపు రాత్రి 9 గంటల వరకు సాగాయని స్థానికులు మండిపడుతున్నారు. తార్నాక ఎఈ, సీతాఫల్మండి ఎడిఈ లు విధుల పట్ల బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తున్నారని రెండు గంటలలో కావాల్సిన మరమత్తులను కాలక్షేపంగా తీసుకొని రాత్రి 9 గంటల వరకు విద్యుత్ సరఫరా అందించడంలో పూర్తిగా విఫలం చెందారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇదే కాకుండా లాలాగూడ ఎఈ, సీతాఫల్మండి ఏడిఈ లపై అనేక ఆరోపణలు ఉన్నాయి విధుల పట్ల బాధ్యతారాహిత్యం, నిర్లక్ష్యం చేస్తారని ప్రజల సమస్యలను అసలు పట్టించుకోరని రాత్రి సమయంలో కరెంటు పోతే సిబ్బంది సరిగా స్పందించకుంటె ఈ అధికారులు అసలు ఫోన్లు ఎత్తరని అధికారులకు 24 గంటలు ఫోన్ అందుబాటులో ఉండలన్న కనీస అవగాహన కూడా ఉండదని అధికారుల మాట ప్రవర్తన కూడా ఇష్టారాజ్యంగా ఉంటాదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ అధికారుల బాధ్యతారహిత్యం ప్రజలకు శాపంగా మారిందని ఉన్నత అధికారుల నిర్లక్ష్యంతోనే విద్యుత్ శాఖలో చాలామంది ఇలాంటి బాధ్యతారాహిత్యం గల అధికారులు ఉన్నారని అందుకోసమే ప్రజలు అనేక అవస్థలు పడుతున్నారు. ఇప్పటికైనా విద్యుత్ శాఖ ఎండి, ఉన్నత అధికారులు స్పందించి విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ఎడిఈ, ఎఈ లపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.




Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588